Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 156 పేజీలు 8 వెల : 5 బుధవారం 24 డిసెంబర్ 2025







## పవన్ ఎవరిని బెదరించలనుకుంటున్నారు?

**మెడికల్ కాలేజీల దోపిడీ కనిపించడం లేదా**

**మండిపడ్డ మాజీమంత్రి పవన్ కళ్యాణ్**

గుంటూరు: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ రాజకీయ ప్రవర్తనపై వ్యంగ్యంగా స్పందిస్తూ, ఆయనది ఓపెనింగ్‌లో ఓవర్ యాక్షన్, ఇంటర్వెల్‌లో డల్, చివరిలో కన్ఫ్యూజన్ అంటూ విమర్శించారు. పవన్ కల్యాణ్‌లో ఎవరినో బెదిరించాలనే భావన కనిపిస్తోందని అంబటి ఆరోపించారు. పవన్‌ను ఎవరైనా విమర్శించారా? లేక వైసీపీపై ఎందుకు దూషణలు చేస్తున్నారని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లపై తీవ్ర ఆరోపణలు చేశారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చి వారి జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు అంబటి. ఈ అంశాన్ని ప్రజలకు తెలియజేయడానికి వైసీపీ కోటి సంతకాలు సేకరించిందని తెలిపారు. మెడికల్ కాలేజీల స్కాంలో బాగస్వామ్యం ఉంటే జైలుకు పంపుతామని వైఎస్ జగన్ ఇప్పటికే స్పష్టం చేశారని అంబటి గుర్తు చేశారు. ఈ స్కాంల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే పవన్ కల్యాణ్ మాట్లాడుతున్నారా? అని అనుమానం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో పదిహేను ఏళ్లు కలిసి ఉంటామని పవన్ కల్యాణ్ చెప్పడాన్ని అంబటి తప్పుబట్టారు. ప్రపంచంలో ఇంతకాలం ఒప్పందాలు రాసుకునే రాజకీయ పార్టీలు ఉండవని వ్యాఖ్యానించారు అంబటి రాంబాబు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఆగలేదని, అందులో మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వాటాలు వస్తున్నాయంటూ సంచలన ఆరోపణలు చేశారు.



## నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు

### ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు


### అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

అమరావతి: వివిధ జిల్లాల్లో నిర్దేశిత గడువులోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రస్థాయి బ్యాంకర్లతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచనలు ఇచ్చారు. ఏపీ వ్యాప్తంగా ఒకే తరహా బ్యాంక్ గ్యారెంటీలు ఇచ్చేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. ధాన్యం కొనుగోళ్లతో సహా వివిధ పంట ఉత్పత్తుల మార్కెటింగ్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సీఎం చంద్రబాబు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు విధానం మేరకు తక్షణమే చర్యలు ఉండాలని నిర్దేశిరచారు. రైతుల దగ్గర ధాన్యం కొనుగోళ్లు చేసే మిల్లర్లు ఎక్కడా అక్రమాలకు పాల్పడకుండా చూడాలని అధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. మరోవైపు.. ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు ఉండాలని దిశానిర్దేశర చేశారు. పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన
కల్పించేలా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. 7,8,9 తరగతులు చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 2026 జనవరి చివరిలో స్టూడెంట్స్ పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆ సమ్మిట్‌లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దామని సీఎం చంద్రబాబు సూచించారు.

## అందరిలోనూ క్వాంటమ్ టెక్నాలజీపై ఆలోచన

**ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ**

**టెక్ విద్యార్థులతో క్వాంటమ్ టాక్' నిర్వహించిన చంద్రబాబు**



అమరావతి: ప్రస్తుతం అందరూ క్వాంటమ్ టెక్నాలజీ గురించే ఆలోచిస్తున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆధునిక పరిశోధల కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ ఉంటుందని చెప్పారు. వేలాది టెక్ విద్యార్థులతో ఆన్‌లైన్‌లో 'క్వాంటమ్ టాక్' నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేయబోతోందన్నారు. క్యూబిట్, వైసర్ సంస్థలతో కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 1970లో చైనా ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చింది. 1991లో భారత్‌లో ఆ సంస్కరణలు వచ్చాయి. ఆ తర్వాత ఎక్కడా వెనక్కి తిరిగి చూడలేదు. వ్యవసాయ రంగంలో సంస్కరణలతో ఆర్థికాభివృద్ధికి ముందడుగు పడింది. హరిత విప్లవంతో దేశ స్థితిగతులు సమూలంగా మారాయి. ఆహార ధాన్యాల విషయంలో భారత్ స్వయం సమృద్ధి సాధించింది. సామాన్యుల సాధికారతే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం సంస్కరణలు తీసుకొ స్తోంది . విశాఖకు చాలా ఐటీ కంపెనీలు వస్తున్నాయి. భవిష్యత్తులో నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి ఆ నగరం చిరునామాగా మారబోతోంది. తిరుపతిలో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాం అని చంద్రబాబు వివరించారు.

సక్సెస్ అయిన ఫార్ములానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మళ్లీ తెరపైకి తీసుకువచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీని ప్రమోట్ చేస్తూ ఎలాంటి ప్రణాళికలు రచించారో... ఇప్పుడు క్వాంటం, ఏఐను ప్రమోట్ చేయడానికి అదే స్ట్రాటజీని అవలంభిస్తున్నారు. అంతర్జాతీయంగా మారుతున్న పరిణామాలు, జాతీయ స్థాయిలో తీసుకున్న పాలసీలను అందిపుచ్చుకునేలా ఏపీ యువతను ముఖ్యమంత్రి సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమైన నిపుణులను, ఉద్యోగులను అందించేందుకు పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీలను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు విభజిత ఏపీలో క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న హ్యూమన్ రిసోర్సెస్‌ను బిల్డప్ చేస్తున్నారు. ఓవైపు క్వాంటం, ఏఐ, డీప్ టెక్ కంపెనీలను రాష్ట్రానికి పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తూనే... మరోవైపు ఏఐ, క్వాంటం నిపుణులుగా యువతను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.





## కెసిఆర్ ధోరణి మార్చుకో

**తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు**

**అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు**

**ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి**

2లో..



## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు**

**దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట**

**తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం**

**చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం**

**టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్**

2లో..



## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

**పీపీపీ విధానంపై మరోమారు**

**మంత్రి స్పష్టీకరణ**

**సిద్దార్థలో వసతి గృహం ప్రాంభించిన సత్యకుమార్ యాదవ్**

2లో..

# దమ్మ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి



**నామినేటెడ్ పద్ధతిలో భర్తీకి సర్కార్ యత్నం**

**ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం**

**నల్లగొండలో సర్పంచ్‌లతో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**

2లో..

**కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం సిఎం సహా మంత్రులకు జీరో నాలెడ్జ్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి అసలు విషయమే తెలియదు నల్లగొండ పర్యటనలో కెటిఆర్ విమర్శలు**

నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు.

## తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్‌ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హెచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## కెసిఆర్ రాకతో సర్కార్‌లో వణుకు

హైదరాబాద్: కేసీఆర్ మీడియా ముందుకు వచ్చిన తర్వాత రేవంత్ సర్కార్ డిఫెన్స్ లో పడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. తాను 25 ఏళ్ళుగా రాజకీయాల్లో ఉన్నానని, రాత్రి 9.30 గంటలకు ముఖ్యమంత్రి చిట్‌చాట్ పెట్టడం చూడలేదని చెప్పారు. మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడిన ఆయన.. అందాల పోటీలు, ఫుట్‌బాల్ షోకులు, గ్లోబల్ సమ్మిట్‌లు అన్నం పెడతాయా..? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు వాస్తు భయం పట్టుకుందని, అందుకే సచివాలయానికి పోవటం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాలుగు వేల మంది సర్పంచ్‌లుగా గెలిచారని, బీఆర్ఎస్ దెబ్బకు డీసీసీబీలకు ఎన్నికలు పెట్టడం లేదని, కాంగ్రెస్ కార్యకర్తలను నామినేట్ చేయాలని చూస్తున్నారని హరీశ్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి పోలీసులు లేకుండా ఓయూకు వస్తానని చెప్పారని, కానీ పోలీస్ పహారా మధ్య వచ్చారని అన్నారు. ఇరిగేషన్‌పై పీపీటీని స్వాగతిస్తున్నా మని, పీపీటీపై అసెంబ్లీలో తమకూ సరిపడా అవకాశం ఇవ్వాలని కోరారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కడం, మైక్ కట్ చేయడం లాంటివి చేయవద్దని అన్నారు. ఎవరి వాదన నిజమో ప్రజలు తేలుస్తారని చెప్పారు. సీపీఐ, ఎంఐఎం, బీజేపీ కంటే తక్కువ సమయం బీఆర్ఎస్‌కు ఇస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు ప్రభుత్వం భయపడుతుందని, అవకాశం ఇస్తే అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కార్ బట్టలు విప్పుతామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం దాచిపెట్టిన అన్ని జీవోలను నాలుగు వారాలలోపు బహిర్గతం చేయాలని, పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు సోకాల్డ్ ప్రజా ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రేవంత్‌రెడ్డి తనది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం కాదని, చీకటి జీవోల మాటున దొంగచాటుగా ఏం చేస్తున్నాడో బహిర్గతం చెయాలని ఆయన ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ప్రజాపాలన అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జీవోలు దాస్తూ డ్రామాలు చేస్తున్నదని హరీశ్‌రావు విమర్శించారు. ఆర్టీఐ సమాధానం ఆధారంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల శ్రీనివాస్ హైకోర్టులో వేసిన పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ తో ఆ డ్రామాలు బయటపడబోతున్నాయని అన్నారు. 2023 డిసెంబర్ 7 నుంచి 2025 జనవరి 1 వరకు అంటే మొత్తం 13 నెలల్లో ప్రభుత్వం 19,064 జీవోలు జారీ చేసిందని, వాటిలో కేవలం 3,290 జీవోలు మాత్రమే పబ్లిక్ డొమైన్‌లో ఉంచడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఒక్క ఏడాదిలో 15,774 జీవోలు అంటే 82 శాతం జీవోలను దాచిపెట్టి ప్రభుత్వం ఏం చేస్తున్నట్లని హరీశ్‌రావు నిలదీశారు. 'రేవంత్ రెడ్డీ ఇదేనా మీరు చెప్పుకుంటున్న ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు.

## వారణాసిలో అద్భుతమైన జర్నీ

**నటిస్తున్నందుకు గర్వంగా ఉందన్న ప్రకాశ్ రాజ్**

హైదరాబాద్: మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచరస్ మూవీ 'వారణాసి' షూటింగ్ శరవవేగంగా సాగుతోంది. ప్రియాంక చోప్రా కథానాయిక. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీలో విలక్షణ నటుడు ప్రకాశ్‌రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇందుకు సంబంధించిన అప్‌డేట్‌ను ఆయన స్వయంగా పంచుకున్నారు. ఇందులో నటిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. వారణాసి' అద్భుతమైన షెడ్యూల్ ముగిసింది. నాలో నటుడి ఆకలిని తీర్చింది. ఎస్.ఎస్.రాజమౌళి, మహేశ్‌బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రియాంక చోప్రాలకు థ్యాంక్స్. మీతో పనిచేయడం ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చింది. తర్వాతి షెడ్యూల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాఅని పేర్కొన్నారు. గతంలో రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన 'విక్రమార్కుడు' చిత్రంలో ప్రకాశ్‌రాజ్ కనిపించారు. ఇక మహేశ్‌బాబుతో ఆయనది హిట్ కాంబినేషన్. 'రాజకుమారుడు' నుంచి 'గుంటూరు కారం' వరకూ వీరిద్దరూ కలిసి ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించారు. వారణాసి'లో మహేశ్‌బాబు తండ్రి పాత్రలో ప్రకాశ్‌రాజ్ కనిపిస్తారని టాలీవుడ్ టాక్. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటనా లేదు. ఏడాది కాలంగా ఈ మూవీ షూటింగ్ జరుగుతోందని దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి ఇటీవల వెల్లడించారు. మరో ఏడెనిమిది నెలల పాటు షూటింగ్ జరుగుతుందని హాలీవుడ్ దర్శకుడు జేమ్స్ కామెరూన్‌తో అన్నారు. మరోవైపు టైటిల్‌తో పాటు, ఈ చిత్ర కథా నేపథ్యాన్ని తెలిపేలా విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. ఇక ఈ చిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులు

వాషింగ్టన్: విదేశీ ఉద్యోగులకు ఇచ్చే హెచ్-1బీ వీసా ఎంపిక పక్రియలో కీలక మార్పులకు అమెరికా ఇప్పటికే సిద్ధమైంది. దీనికి సంబంధించి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదనలు రూపొందించగా.. వాటిపై తుది సమీక్ష మొదలైంది. నైపుణ్యం, వేతనాల ఆధారిత లాటరీ వ్యవస్థ కోసం రూపొందించిన నిబంధనలను 'ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్' సమీక్షిస్తోంది. ఈ మేరకు ఇమిగ్రేషన్ సంస్థ ఫ్రాగోమెన్ నివేదికను ఉటంకిస్తూ ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి.నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించేలా అగ్రరాజ్యం ఈ కొత్త మార్పులు తీసుకురానుంది. ప్రస్తుతం హెచ్-1బీ వీసాల జారీకి కంప్యూటరైజ్డ్ లాటరీ విధానాన్ని అనుసరిస్తుండగా.. ఇకపై వెయిటెడ్ సెలక్షన్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీని ప్రకారం.. ఉద్యోగి వేతన స్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటివి చేయనున్నారు. అంటే.. ఇకపై అధిక వేతనం కలిగిన ఉద్యోగులకు హెచ్-1బీ వీసాలు ఎక్కువగా దక్కే అవకాశం ఉంది. ఫెడరల్ నిబంధనల మార్పుల పక్రియలో ఆఫీస్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ బడ్జెట్ సమీక్షను చివరిదశగా పరిగణిస్తారు.

# కెసిఆర్ ధోరణి మార్చుకో



ఖమ్మం: తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం

లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.

గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల

కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి



నల్లగొండ: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు.నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్నట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు.

కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాలకంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహారెడ్డి, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

## కృష్ణా నదీ జలాలపై అవగాహనా రాహిత్యం

నల్లగొండ: కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి నదీ జలాల అంశంపై ఎలాంటి అవగాహన లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి నీళ్లపై కనీస అవగాహన లేదని విమర్శించారు. ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు 'నేను ప్రిపేరయ్యి రాలేదు, రేపు

వచ్చి సమాధానం చెప్తా' అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రి గురించి చెబుతూ 'వాటర్‌లో నీళ్లు' అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వాళ్లు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హూంకరిస్తున్నారని, అబద్ధాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వారికి ప్రజలపట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తిచేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. డీపీఆర్ (ఆఖఫీ) పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు.

## బంగారం వెండి ధరలు మరంత దూకుడు

**భారీగా పెరిగిన ధరలు**

హైదరాబాద్: పసిడి ధరల పరుగు అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతోంది. రోజురోజుకూ పెరగడమే తప్ప తగ్గడం జరగడం లేదు. దేశీయంగా సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. దేశ రాజధాని దిల్లీలో 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి ధర ఒక్కరోజులోనే రూ.2,650 మేర పెరిగి రూ.1,40,850కు చేరింది. సోమవారం 99.9 స్వచ్ఛత కలిగిన పసిడి రూ.1,38,200గా ఉంది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో మంగళవారం సాయంత్రానికి 10 గ్రాముల ధర రూ.1,40,820 పలుకుతోంది. ఈ ఒక్క ఏడాదిలోనే బంగారం రూ.61,900 పెరిగింది. 2024 డిసెంబర్ 31న 10 గ్రాముల పసిడి రూ.78,950గా ఉండగా.. నేడు 78 శాతం పెరిగి రూ.1.50 లక్షల దిశగా దూసుకెళ్తోంది.మరోవైపు వెండి కూడా సరికొత్త

రికార్డులను నమోదు చేస్తోంది. దిల్లీలో కిలో వెండి ధర ఒక్కరోజులోనే రూ.2,750 పెరిగి రూ.2,17,250కి చేరింది. ఈ ఒక్క క్యాలెండర్ సంవత్సరంలో వెండి దాదాపు రూ.1,27,550 పెరిగింది. గతేడాది డిసెంబర్ 31 నాటికి కిలో వెండి ధర రూ.89,700గా ఉంది. అంటే దాదాపు 142.2 శాతం వృద్ధి నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధర ఔన్సు 4,500 డాలర్లకు సమీపించడంతో దేశీయంగా అదే స్థాయిలో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. మరోవైపు వెండి సైతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు తొలిసారి 70 డాలర్ల మార్కు దాటింది.వచ్చే ఏడాది మరోసారి అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో కోత పెడుతుందన్న అంచనాలతో సురక్షిత పెట్టుబడి సాధనాలుగా మదుపర్లు భావిస్తుండడంతో బంగారం, వెండి ధరలు పెరుగుతున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ పేర్కొన్నారు. దీనికి భౌగోళిక అనిశ్చితులు కూడా తోడయ్యాయని పేర్కొన్నారు.

## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

విజయవాడ: విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్దార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని.. నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్దార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజురు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా, అడిషనల్ డి.ఎమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

హైదరాబాద్:వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్ట్రానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకుండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు.ఈ-డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ-డిప్ విధానంలో టోకెన్లు కేటాయించామని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు.వైకుంఠ ద్వార దర్శనాలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే కారణంగా చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, డిఫెన్స్ వంటి ప్రత్యేక దర్శనాలను రద్దు చేశామని చెప్పారు.శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్న ప్రసాదాలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

# కరుణామయ గ్రూప్ ఆఫ్ స్కూల్లో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



రైతులకు మాజీ ప్రధాని చౌదరీ చరణ్ సింగ్ చేసిన సేవలను స్మరించుకున్న పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు

వ్యవసాయ దినోత్సవం మన దేశపు పూర్వ ప్రధాని శ్రీ చౌధరి చరణ్ సింగ్ గారి జయంతి సందర్భంగా జరుపుకుంటున్నామని, రైతుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, వారికి రుణ సదుపాయాలు కల్పించడం, వ్యవసాయ ఆధునికీకరణ చేయడం వంటి ఎన్నో సంస్కరణలు ఆయన ప్రవేశపెట్టారనీ పాఠశాల చైర్మన్ దండే దస్తగిరి తెలిపారు. రైతు సుస్థిరం అయితే దేశం సుస్థిరం అవుతుందని, భారత ఆర్థిక వ్యవస్థకు పునాది అయిన రైతు మనకు అన్నదాతగా, జీవన ఆధారంగా ఉన్నారని పాఠశాల కరస్పాండెంట్ వెంకట నరేష్ తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు రైతుల గొప్పతనం గురించి పాటలు, వేషధారణలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాలపై అసత్య ప్రచారాలు నమ్మవద్దు

**తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం**

**ఆరోజుల్లో టోకెన్ లేని భక్తులకు దర్శనం ఉండదు**

**భక్తులను తిరుమలకు రావద్దని చెప్పే అధికారం ఎవ్వరికీ లేదు**

**చివరి ఏడు రోజుల్లో టోకెన్ పొందలేని భక్తులందరికీ వైకుంఠ ద్వార దర్శనం చేసుకునే అవకాశం**

**టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు**

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 23**



. డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలపై సోషియల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు భక్తులకు విజ్ఞప్తి చేశారు. తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ లేని భక్తులకు తిరుమలకు అనుమతి లేదంటూ సోషియల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. భక్తులను తిరుమలకు రావద్దని చెప్పే అధికారం ఎవ్వరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. గత రెండు నెలలుగా వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్ల కోసం టీటీడీ అధికారులు విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మంత్రులతో సబ్ కమిటీని కూడా ఏర్పాటు చేసి వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తోందని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదిలకు ఈ-డిప్ ద్వారా భక్తులకు టోకెన్లు కేటాయించామని చెప్పారు. ఈరోజుల్లో టోకెన్ ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తామని, టోకెన్ లేని భక్తులు తిరుమలకు రావచ్చని స్పష్టం చేశారు. కాకపోతే టోకెన్ లేని భక్తులకు దర్శనాలు లేకపోవటంతో ఇబ్బంది పడే అవకాశం ఉంటుందని చెప్పారు. టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2వ తేది నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వారా దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వామివారిని దర్శించుకోవచ్చని తెలిపారు. ఈ విషయంపై అవగాహన కల్పించేందుకు ఆర్టీసీ బస్సుల్లో బ్యానర్లు, తిరుపతిలోని ముఖ్యమైన ప్రాంతాల్లో ఫ్లెక్సీలు, బ్రాడ్ కాస్టింగ్, టీటీడీ సోషియల్ మీడియా, ఎస్వీబీసీ, ఇతర మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. టీటీడీ సూచనలు పాటిస్తూ భక్తులందరూ సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని ఈ సందర్భంగా చైర్మన్ భక్తులకు తెలియజేశారు.

# నియోజవర్గంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన..!

**- పేదల పాలిట సంజీవని సీఎంఆర్ఎఫ్**

**- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి డిసెంబర్ 23 -**



పేదల పాలిట సంజీవని సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. మంగళవారం నందికొట్కూరు నియోజవర్గంలోని నందికొట్కూరు ,పగిడ్యాల జూపాడు బంగ్లా మండల గ్రామీణ ప్రాంతాలలోని వివిధ గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు .నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 7,37,713/- రూపాయలు ఆర్థిక సహాయం మంజూరు చేశారు.

నందికొట్కూరు మండలం లోని ముఖ్యమంత్రి సహాయనిధి కింద కోనేటమ్మపల్లె గ్రామానికి చెందిన ఏసురాజు కి, 1,00,000/- రూపాయలు,దామగట్ల గ్రామానికి చెందిన బాసు మియాకి 72,713 రూపాయలు కొణిదెల గ్రామానికి చెందిన కొంగర మూర్తి కి, 2,01,000/- రూపాయలు, మండల కేంద్రమైన పగిడ్యాల గ్రామానికి చెందిన బోయ వెంకటేశ్వర్లు కి 4,00,000/- రూపాయలు.. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను టిడిపి కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు టిడిపి మండల కన్వీనర్ మాండ్ర సురేంద్ర రెడ్డి , కోనేటమ్మ పల్లె గ్రామ సర్పంచ్ పోతుల దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కురువ వెంకటేశ్వర్లు , టిడిపి నాయకులు సోలోమోను , ప్రకాశం దామగట్ల ఎంపీటీసీ తిప్పారెడ్డి , పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు వద్దు ..ఉజ్వల భవిష్యత్తు ముద్దు...!

**- చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి**

**- ఈగల్ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ పట్టణంలో వినూత్న కార్యక్రమం**

**- మాదక ద్రవ్యాలతో యువత భవిష్యత్ నాశనం**

**- డ్రగ్స్ కు వ్యతిరేకంగా 1500 మంది విద్యార్థులచే భారీ ఎత్తున ర్యాలీ**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి డిసెంబర్ 23**





– దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ఆత్మకూరు సబ్ డివిజన్ డీఎస్పీ , నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఈగల్ టీం జిల్లా ఎస్పై సుజిత్ లు విద్యార్థులకు సూచించారు. మంగళవారం నందికొట్కూరు పట్టణంలో ఈగల్ టీం ఐ.జి ఏకే. రవికృష్ణ సూచన మేరకు జిల్లా ఈగల్ టీం ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో అంటూ స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల నుండి స్థానిక పటేల్ సెంటర్ వరకు పురవీధుల గుండా డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ప్లే కార్డులు చేత పట్టుకొని విద్యార్థులు చేసిన నినాదాలు పట్టణంలో హోరెత్తించాయి. డ్రగ్స్ వద్దు బ్రో ర్యాలీకి ముఖ్య అతిథిగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యారు . ముందుగా ఎమ్మెల్యేకు ఆత్మకూరు సబ్ డివిజన్ డి. ఎస్. పి. రామాంజి నాయక్ , పట్టణ ,రూరల్, ఎక్సైజ్ సీఐలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ,సుబ్రహ్మణ్యం, రామాంజనేయులు నాయక్ పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన ర్యాలీలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆత్మకూరు డి.ఎస్.పి రామాంజి నాయక్, రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎక్సైజ్ సిఐ రామాంజనేయులు నాయక్, ఈగల్ టీం ఎస్ఐ సుజిత్ , మున్సిపల్ కమిషనర్ బేబీ డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న లు పాల్గొన్నారు . స్థానిక పటేల్ సెంటర్ లో మానవ హారంగా ఏర్పడి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు , ప్రభుత్వ అధికారులు, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు అంటూ యువత మరియు విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థుల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తమై జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు .డ్రగ్స్ రహిత సమాజం సంక్షేమానికి సంకేతం అన్నారు. డ్రగ్స్ కు సంబంధించిన సమాచారం ఏమైనా ఉంటే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి ఫోన్ చేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల చెందిన అధికారులు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిని ,విద్యార్థులకు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి వాటర్ బాటిల్ మరియు జ్యూస్ డబ్బాలు అందజేశారు. అనంతరం పటేల్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు.

# పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆశ్రమంలో నూతన వస్త్రాలు పంపిణీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు డిసెంబర్ 23 మంగళవారం**




లినూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు అందజేసిన కదిరికోట శాలేమ్ తెలుగుదేశం పార్టీ నాయకులు టౌన్ బ్యాంకు డైరెక్టర్ అధ్యక్షులు సింగనేటి నరసన్న

లికదిరికోట శాలేమ్ సింగనేటి నరసన్న సామాజిక సేవా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రిస్మస్ శుభ సందర్భంలో అనాధలు దిక్కులేని వారు వృద్ధులకు అన్నదానం చేసి నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు బియ్యము బ్యాళ్ళ మంచి నూనె మొదలగునవి అందజేశారు

లిక్రీస్తు చూపిన మార్గంలో నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుము అన్న మాటలు గుర్తు చేసుకుంటూ మన దగ్గర ఉన్నది కొంత సహాయం బీదలకు దిక్కులేని వారికి విధవరాలుకు సహాయం అందించినప్పుడే ఈ లోకమాలీన్యము తనకు అంటకుండా తన్నుతాను కాపాడుకుంటాడని చెప్పిన ఈ గొప్ప మాటను బట్టి ఎంతోమంది క్రైస్తవ మిషనరీలు ఈ భారత దేశంలో విద్యా వైద్యం న్యాయం అందించారని గుర్తు చేసుకుంటున్నామని లితెలియజేశారు ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కమిటీ సభ్యులు జెపి నాగప్ప, అశోక్ చక్రవర్తి,పూజారి మోహన్,రామాంజనేయులు,విల్సన్ తదితరులు పాల్గొన్నారు

## చేనేత కార్మిక సంఘం కార్యవర్గ సమావేశం సిఐటియు ఆఫీసు నందు అధ్యక్షులు కే లక్ష్మన్న అధ్యక్షతన జరిగింది

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు డిసెంబర్ 23 మంగళవారం ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బి కాలప్ప లక్ష్మన్న మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తర్వాత చేనేత రంగంపై ఆధారపడ్డ కార్మికులు క్రమేనా జీవన ప్రమాణాలు ఆర్థిక పరిస్థితులు దెబ్బతిన్నాయని వీరి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు పార్లమెంటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో చేనేత కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించడం లేదని చేనేతలపట్ల వివక్షత చూపిస్తున్నారని కేవలం ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం ఎన్నికల తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు కూటమి ప్రభుత్వం చేనేత కార్మికుల మగ్గాలకు 200 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు కానీ నేటికీ అమలు చేయడం లేదని అలాగే 50 సంవత్సరాలు ఉన్నవారికి పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని మూడు సెంట్లు స్థలం ఇచ్చి చేనేత షెడ్డు వేపిస్తామని మరియు నేతనాలకు సంవత్సరానికి 36 వేల రూపాయలు కూటమి ప్రభుత్వం ఇస్తామని నేటికి రెండు సంవత్సరములు కావస్తున్న చేనేత కార్మికుల గురించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షత చూపిస్తున్నారని తెలిపారు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో చేనేత కార్మికులకు చేనేత టెక్స్టైల్ పార్కు నిర్మిస్తామని కానీ నిర్మాణ పనులు నత్తనడక నడుస్తున్నాయని తక్షణమే చేనేత కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు క్షేత్రస్థాయిలో చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సర్వేలు జరిపి వచ్చిన సమస్యలపై చేనేత కార్మికులు ఉద్యమాలకు సిద్ధం కావాలని చేనేత కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో చేనేత కార్మికుల సర్వే కరపత్రం విడుదల చేశారు చేనేత సంఘం నాయకులు ఉపాధ్యక్షులు కే కృష్ణ శ్రీ శ్రీనివాసులు బి కృష్ణమూర్తి కే శివ బి బడేసావ్ సి బసవరాజు బి వెంకటేశులు చేనేత కార్మికులు పాల్గొన్నారు

## మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు డిసెంబర్ 23 :**




పాణ్యం నియోజవర్గం, ఓర్వకల్లు మండలంలోని, లొద్దిపల్లె గ్రామంలో న్యూ కర్నూలు జిల్లా అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధులు డాక్టర్ కే.తిరుపాల్ రెడ్డి, ఉమాదేవి, కె.వెంకటరామిరెడ్డి, కె.రామేశ్వరమ్మ దంపతుల సహకారంతో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా 36 కుట్టు మిషన్లను ఎమ్మెల్యే గౌరు.చరిత రెడ్డి, ఏపీఈడబ్ల్యూఐడీసీ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు. చరిత రెడ్డి, ఏపీఈడబ్ల్యూఐడిసి రాష్ట్ర డైరెక్టర్- జీ.నాగముని లు మాట్లాడుతూ పీ4 ద్వారా దాతలు ప్రజల కోసం కుట్టు మిషన్లను అందించడం సమాజ సేవా భావనకు నిదర్శనమని అభినందించారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు కుట్టుశిక్షణను ఇచ్చి, ఉచితంగా మిషన్లు అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతోందని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ రాష్ట్ర డైరెక్టర్- జి.నాగముని లు గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి రూ. 20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే వారు బీసీ బాలుర హాస్టల్ మరియు వసతి గృహాన్ని పరిశీలించి, భవనాలు శిథిలావస్థకు చేరుకున్నందున నూతన భవనం నిర్మాణం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## యేసు పేదల ఆకలి తీర్చాడు: గుజ్జుల గౌరీశ్వర్

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ డిసెంబర్ 23**



నందికొట్కూరు పట్టణంలో సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ఉద్యమ వేదికగా, సామాజికవిశిష్ట అతిథిగా గుజ్జుల గౌరీశ్వర నాయుడు, మాట్లాడుతూ ఏసుక్రీస్తు మార్గం శాంతియుత విప్లవ మార్గం. యేసు క్రీస్తు రాజుల పక్షాన కాకుండా అణచివేయబడిన వర్గాల పక్షాన నిలబడి ఆకలితో ఉన్నవారికి అన్నం వారికి ధైర్యం, నలిగిన వర్గాలకు న్యాయం దిశానిర్దేశం చేశారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజల జీవితాల్లో తీపి నింపే సంకల్పానికి ప్రతీకగా నిర్వహించామని తెలిపారు. పేదరికం దేవుడిచ్చింది కాదని, పాలకుల విధానాల ఫలితం.మార్పు భిక్షగా రాదని, పోరాటం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ ఓట్ల రాజకీయాల కోసం కాకుండా ప్రజల గుండెల్లో పుట్టిన ఉద్యమమని స్పష్టం చేశారు. పార్టీ కార్యాలయం కేవలం ఇటుకలు, సిమెంట్‌తో నిర్మించిన భవనం కాదని, రైతుల ఆవేదన, కార్మికుల కన్నీరు, యువత ఆగ్రహం కలసి రూపుదిద్దుకున్న విప్లవ కేంద్రమని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో సామన్న, సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి, బోయ రామకృష్ణ, సి.పి.ఐ.(ఎం.ఎల్.) మండల కార్యవర్గ సభ్యులు, బీబీ, సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు, ముత్తు జాబి, ఫర్జానా సి.పి.ఐ.(ఎం.ఎల్.) లిబరేషన్ పార్టీ కార్యవర్గ సభ్యురాలు, పాత్రికేయులు తదితరులు పాల్గొని ముగింపులో విప్లవ క్రిస్మస్ మరియు ప్రజల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అసత్య పుకార్లకు శాశ్వత విరామం కావాలి...

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**






ఎమ్మిగనూరు డిసెంబర్ 23 మంగళవారం పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో నా రాజకీయ భవిష్యత్తు ఎదుగుదల,ఎమ్మిగనూరు ప్రజల ప్రేమను ఓర్వలేకే దుష్ప్రచారాలు. శ్రీమతి బుట్టా రేణుక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నాపై "పార్టీ మారుతున్నారు", "బీజేపీ–జనసేనలో చేరుతున్నారు" అనే అసత్య పుకార్లు, తప్పుడు ప్రచారాలు కావాలని పునరావృతంగా ప్రచారం చేయబడుతున్నాయి. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మా పార్టీ పట్ల, నా పట్ల రోజు రోజుకీ పెరుగుతున్న ప్రజల విశ్వాసం, కార్యకర్తల అండ, నాయకుల ప్రేమను చూసి ఓర్వలేక, కొంతమంది స్వార్థ రాజకీయ శక్తులు, రాజకీయంగా దిగజారిన వ్యక్తులు ఈ నీచమైన దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారు. ప్రజలు ఈ కుట్రలను స్పష్టంగా గమనిస్తున్నారని గుర్తుంచుకోవాలి. నేను పూర్తిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న నాయకురాలిని. సామాజిక న్యాయం, సంక్షేమ పాలన, బలహీన వర్గాల సాధికారత అనే పార్టీ మూల సిద్ధాంతాలే నా రాజకీయ జీవనానికి దారిదీపాలు. ఈ సిద్ధాంతాలను జీవితాంతం అనుసరిస్తూ ముందుకు సాగడమే నా స్పష్టమైన సంకల్పం. మా పార్టీ సిద్ధాంతాలే నా సిద్ధాంతాలు, మా అధినేత ఆలోచనలే నా రాజకీయ దారిదీపం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, నిర్మాణకర్త, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాపై పెట్టుకున్న అపార విశ్వాసమే నా రాజకీయ జీవితానికి బలం. అదే విశ్వాసంతోనే గతంలో పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా నియమించి, రాష్ట్రవ్యాప్తంగా అనేక కీలక కార్యక్రమాల్లో బాధ్యతలు అప్పగించారు. అలాగే ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా పనిచేసే అవకాశం ఇచ్చి, నా పనితీరు, నిబద్ధతపై సంతృప్తి చెంది ప్రస్తుతం కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమించారు. ఇది నాకు దక్కిన గౌరవం మాత్రమే కాదు పార్టీ నాపై ఉంచిన నమ్మకానికి, నా అంకితభావానికి స్పష్టమైన నిదర్శనం. ఇంతటి గౌరవాలు, బాధ్యతలు లభిస్తున్న తరుణంలో నేను పార్టీ మారుతానన్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, అర్థహీనమైన కుట్ర మాత్రమే ఇది ప్రజలను తప్పుదోవ పట్టించాలనే రాజకీయ లాభం కోసం చేసే చౌకబారు ప్రయత్నం. ఈరోజూ అదే జరుగుతోంది ప్రజల అక్కసు ఓర్వలేకే ఈ పుకార్లు పుట్టిస్తున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న మా పార్టీ కార్యాలయం యథావిధిగా ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు నిరంతరం అందుబాటులో ఉంది. అదేవిధంగా కర్నూలులో కూడా పార్టీ కార్యాలయం ఉంది అక్కడ అందుబాటులో ప్రజలతో మరింత దగ్గరగా ఉంటున్నాము. ఇవన్నీ పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న సహజమైన, పారదర్శక చర్యలే ఎలాంటి రాజకీయ మార్పులకు సూచన కాదు. ఈ సందర్భంగా అసత్య పుకార్లు పుట్టించి, కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్న వారికి ఒకటే సూటిగా హెచ్చరిస్తున్నాను రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలి.

వాస్తవాలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు కలిగించే ప్రయత్నాలు కొనసాగిస్తే, వాటిని సహించేది లేదు. మీరు దీన్ని వార్నింగ్‌గా, అభ్యర్థనగా లేదా వాస్తవాల హెచ్చరికగా తీసుకోండి %-% మీ ఇష్టం. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు.

ఎవరు నిజాయితీగా ఉన్నారో, ఎవరు కుట్రలు చేస్తున్నారో వారికి స్పష్టంగా తెలుసు. ప్రజలే మీ అసత్యాలను గుర్తించి తగిన విధంగా స్పందిస్తారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం, మా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు మేము ఎల్లప్పుడూ అండగా, అందుబాటులో ఉంటాం. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ ఆదేశాలకు లోబడి, పార్టీ బలోపేతమే మా ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతాం.

బిశ్రీమతి బుట్టా రేణుక

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త,

# డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశికి టిటిడి అనుబంధ ఆలయాలలో విస్తృత ఏర్పాట్లు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 23**

డిసెంబరు 30వ తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని టిటిడి అనుబంధ ఆలయాలలో భక్తుల సౌకర్యార్థం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు, రంగవల్లులు తీర్చిదిద్ది వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించనున్నారు.



ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో
ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెల్లవారుజామున 1.35 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నారు. ఉదయం 8.30 గంటలకు స్వామివారు గరుడవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు అధ్యయనోత్సవాలు జరుగనున్నాయి.

నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో...
నందలూరు శ్రీ సౌమ్యనాథస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 1.35 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం, ఉదయం 8.30 గంటలకు లక్ష తులసీ అర్చన నిర్వహించనున్నారు. డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 9 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు.

దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో...
దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 1.35 గంటలకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు గ్రామోత్సవం నిర్వహించనున్నారు. డిసెంబరు 31న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 8.30 నుండి 11.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహించనున్నారు.జమ్మలమడుగు శ్రీ నారాపుర వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో... జమ్మలమడుగు శ్రీ నారాపుర వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా తెల్లవారుజామున 1.35 గంటలకు భక్తులకు ఉత్తర ద్వారా దర్శనం కల్పించనున్నారు.

అదేవిధంగా అన్నమయ్య జిల్లా తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవస్వామివారి ఆలయం, రాజంపేటలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, పిఠాపురంలోని శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామివారి ఆలయం, కీలపట్ల శ్రీ కోనేటిరాయస్వామివారి ఆలయం, బెంగుళూరు, హైదరాబాద్, విశాఖపట్నం, అమరావతిలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు డిసెంబర్ 23 మంగళవారం పట్టణంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు . ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో పులకరించింది.బి







అనంతరం జనవరి 5వ తేదీన ఘనంగా జరగబోయే శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి మహా జాతర రథోత్సవాన్ని పురస్కరించుకుని రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి దర్శనం చేసుకున్నారు.

ఈ మహోత్సవం ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించబడాలని, ఎమ్మిగనూరు ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసమృద్ధులు కలగాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

ఈ పవిత్ర కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి, ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, చేనేత జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దొరబాబు నాయుడు, మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యకర్త సభ్యులు కోరిశెట్టి మధుబాబు, సోషల్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, నియోజకవర్గ చేనేత అధ్యక్షులు మీసాల బంద శివ నీలకంఠ, నందవరం మండల డాక్టర్ విభాగ అధ్యక్షులు నరహరి రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు లతా రెడ్డి, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు బోయరాజు, పట్టణ ఉపాధ్యక్షులు కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గడ్డం ఆంజి, కరే రాము, పట్టణ కార్యదర్శులు గురువ మా భాష, జెరబండి రఘువీర, 2వ వార్డు ఇంచార్జ్ చంద్ర మాజీ కౌన్సిలర్ మళ్లీ, దైవంనిన్నే నాగరాజు, ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బోయ బజారి, మిట్ట సోమాపురం నరసింహులు, కోటేకల్ పాపన్న, ఇబ్రహీం, తిమ్మాపురం వీరాంజనేయులు, బనవాసి ఫారం రాజ్ కుమార్, కనకవీడు చంద్రశేఖర్ ఆచారి,రవి కుమార్, బండారి యోహాను, బండారి అనూక్, కదిరికోట ప్రేమ్ సాగర్, బండారి చక్రవర్తి, నెరడుప్పల బూత్ అధ్యక్షులు ఉసేనప్ప, పట్టణ బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మంజునాథ్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# – జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనం నడిపే వారి పై విస్తృత తనిఖీలు మరియు కటిన చర్యలు.

మద్యం సేవించి పట్టుబడితే కేసు నమోదు మరియు డ్రైవింగ్ లైసెన్స్ ను 6 నెలల పాటు సస్పెండ్.

– హెల్మెట్ ధరించండి.. మీ నిర్లక్ష్యం మీ ప్రాణాలకే కాదు మీ కుటుంబ భవిష్యత్తుకూ ప్రమాదం. మీ కుటుంబం మీ కోసం ఎదురు చూస్తోంది.

– చిన్న జాగ్రత్త %–% పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుంది.

– జిల్లా వ్యాప్తంగా హైవే రోడ్ సేఫ్టీ వాహనాలకు బ్రీత్ అన లైజర్లు పట్టుపడితే కఠిన చర్యలు.



తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈరోజు తిరుపతి జిల్లా రేణిగుంట ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో హైవే రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలకు బ్రీత్ అనలైజర్ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, డిసెంబర్ 23.
ఈ కార్యక్రమానికి గౌరవనీయులు శ్రీ అనం రాంనారాయణ రెడ్డి గారు, ఎండోమెంట్ శాఖ మంత్రివర్యులు,శ్రీ అనగాని సత్యప్రసాద్ గారు (రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు %ం% తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి), అలాగే రాష్ట్ర హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా హైవే రోడ్డు భద్రతా విధుల్లో వినియోగించేందుకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 హైవే రోడ్ సేఫ్టీ వాహనాలకు ఒక్కో బ్రీత్ అనలైజర్‌ను పోలీస్ సిబ్బందికి అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, ఐఏఎస్., గారు, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు, మరియు చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని గారు, టుడా చైర్మన్ శ్రీ డాలర్ శేషాద్రి గారు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు దుఃఖంలో మునిగిపోతున్నాయని, ఇటువంటి ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.

తిరుపతి జిల్లా పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారులు విస్తారంగా ఉన్నందున, హైవే రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడం అవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో హైవే రోడ్ సేఫ్టీ వాహనాలకు బ్రీత్ అనలైజర్‌లను అందించడం ద్వారా మద్యం సేవించి వాహనం నడిపే వారిని తక్షణమే గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు.

మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్ట పోతున్నాయని,
రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని హోమ్ మంత్రి గారు పేర్కొన్నారు.

ప్రజలు హెల్మెట్ వినియోగం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు మాట్లాడుతూ, తిరుపతి జిల్లా పరిధిలో 10 జాతీయ రహదారులు, 13 రాష్ట్ర రహదారులు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది కాలంలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో సుమారు 500 మంది మృతి చెందగా, 1300 మందికి పైగా గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలపై చేసిన లోతైన విశ్లేషణలో, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం,
రాంగ్ రూట్ ప్రయాణం,
మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వల్ల మరణాలు, గాయాలు అధికంగా జరుగుతున్నట్లు గుర్తించామని తెలిపారు. నాలుగు అంచెల రోడ్డు భద్రతా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం.

2. %జుఎబఘ్అశీఅ% అవగాహన:

వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యం, మద్యం సేవించి వాహనం నడిపితే కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్కూళ్లు, కాలేజీలు, టోల్ గేట్లు, పెట్రోల్ బంకులు, ముఖ్య కూడళ్ల వద్ద అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గారితో కలిసి భారీ హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించామని తెలిపారు.

2. %జుఅస్త్రఅవవతీఅస్త్ర% ఇంజినీరింగ్ చర్యలు:

ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 40 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, అక్కడ బ్యారికేడ్లు, సైన్ బోర్డులు, హోర్డింగ్స్ ఏర్పాటు చేశామని వివరించారు. నేషనల్ హైవే, స్టేట్ హైవే, ట్రాన్స్‌పోర్ట్ శాఖలతో సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

3. %జుఅటశీతీషవవఎత్% కఠినంగా అమలు:

పోలీస్ శాఖ లక్ష్యం జరిమానా కాదు ప్రజల ప్రాణాల రక్షణ అని స్పష్టం చేశారు. ఈ ఏడాది మద్యం సేవించి వాహనం నడిపిన 3300 మందిపై కేసులు నమోదు చేసి, కోర్టు ద్వారా జరిమానాలు, కొందరికి జైలు శిక్షలు అమలు చేశామని తెలిపారు.

హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 44,000 మందిపై చర్యలు తీసుకున్నామని, డిసెంబర్ 15 నుంచి '%చీశీ ఎవశ్రీఎవ్ – చీశీ౯ావ్తీశీశ్రీ%' నిబంధనను జిల్లా వ్యాప్తంగా కఠినంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

4. %జుఎవతీస్త్రవఅషఎ% అత్యవసర స్పందన:

జిల్లా వ్యాప్తంగా ఉన్న 10 హైవే రోడ్ సేఫ్టీ వాహనాలు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్‌లకు తక్షణ స్పందన ఇస్తున్నామని జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదలను అరికట్టాడని అనేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !

భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవుతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగించడంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022–23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చిపూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్య్రంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో
ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు–రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగయం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

## గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

వాషింగ్టన్ డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్
స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్టు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌లాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతీఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ దీవిని కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగెడె ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.


## రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి


**బీహార్ సీఎం నితీశ్‌కు థరూర్ ప్రశంసలు**

న్యూఢిల్లీ):కేంద్రంలోని భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఓ సారి మోదీని ప్రశంసిస్తూనే మరోమారు, ఉపాధి చట్టానికి గాంధీ పేరు తొలగించడంపైనా విమర్శలు గుప్పించారు. తిరువనంతపురంలో బీజేపీ గెలుపును స్వాగతించారు. తాజాగా బిహార్‌లోని ఎన్డీయే కూటమి పాలనను అభినందించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టిందన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు థరూర్ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు తాను విన్న దానికంటే బిహార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. రోడ్లు బాగున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారని.. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయన్నారు. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయని థరూర్ అన్నారు. ఇటీవల సంవత్సరాల్లో చాలా మంచి పనులు జరిగాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గురించి ప్రశ్న అడగ్గా.. తనను ఇక్కడి రాజకీయాల్లోకి లాగొద్దని వ్యాఖ్యానించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉందన్నారు. థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. ఇక, కాంగ్రెస్ సీనియర్ నేత అయిన థరూర్.. ఇటీవల ప్రధాని మోదీని, అధికార భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. దీనిపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువడ్డాయి.

# సోషల్ మీడియాకి అడిక్ట్ అయ్యారా..









సోషల్ మీడియాలో దీనిని చాలా మంది వాడతారు. దీంతో చాలా టైమ్ వేస్ట్ అవుతుంది. అయితే, ఈ అలవాటు నుంచి బయట పడాలంటే ఏం చేయాలో తెలుసుకోండి. సోషల్ మీడియా నుంచి బయటపడాలంటే ముందుగా అవసరం లేని యాప్స్ నుంచి వచ్చే నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. అదే విధంగా ప్రతిరోజూ మీరు వాడే యాప్స్‌ని మాత్రమే ట్రాక్ చేసి వాటికి ఎంత టైమ్ కేటాయిస్తున్నామో చూసి దానిని బట్టి అందులోనుంచి బయటపడండి.

ప్రైవసీ సెట్టింగ్స్.. రెగ్యులర్‌గా కొన్ని నోటిఫికేషన్స్ వస్తాయి. అవన్నీ మనల్ని డిస్టర్బ్ చేస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటన్నింటిని ప్రైవసీ సెట్టింగ్స్ చెక్ చేసి ఆ నోటిఫికేషన్స్ ఆఫ్ చేయండి. ఫోన్‌లోని సోషల్ మీడియా యాప్స్ అన్నింటిని ఫోల్డర్‌లోకి తీసుకుని హైడ్ చేయండి. దీంతో మనం వెంటనే వాటిని ఓపెన్ చేయం. ఈ 5 ఫాలో అయితే లైఫ్‌లో సక్సెస్ అవుతారు..?

ఎగ్జిట్ అవ్వడం.. సోషల్ మీడియాలో కొన్ని అవసరం లేని విషయాల గురించి కొంతమంది అదే పనిగా ఫార్వర్డ్ మెసేజ్‌లు చేస్తుంటారు. అలా మరీ ఇబ్బందిగా ఉంటే ఆ యాప్ నుంచి, గ్రూప్స్ నుంచి ఎగ్జిట్ అవ్వడం మంచిది. రోజుకి కొంత.. ఒకేసారి సోషల్ మీడియా నుంచి బయటపడడం కుదరదు. కాబట్టి, రోజుకి కొంత టైమ్ పెట్టుకుని ఆ టైమ్‌లో సోషల్ మీడియా బ్రౌజ్ చేయండి. దీని వల్ల సోషల్ మీడియా వాడిన ఫీలింగ్ కూడా ఉంటుంది. లాగ్ ఔట్.. అదే విధంగా, సోషల్ మీడియా అకౌంట్స్ నుంచి ఎగ్జిట్ అయ్యేటప్పుడు లాగ్ ఔట్ చేయడం మంచిది. ఇలా చేస్తే ఆ యాప్స్ నుంచి నోటిఫికేషన్స్ రావు.


# ఇంట్లో పూల చెట్లు పెంచితే కలిగే లాభాలు..











పూలు అంటే చాలా మందికి ఇష్టం. వీటిని ఇంట్లోనే పెంచడం వల్ల చాలా లాభాలు ఉన్నా యి. వీటిని చూస్తేనే ఎంతో ఆనందంగా ఉంటుంది. అయితే, వీటితో పాటు ఆరోగ్యానికి కూడా కొన్ని లాభాలు ఉన్నాయని అధ్యయ నాలు చెబుతున్నాయి. వాటి గురించి తెలుసుకోండి. అధ్యయనాల ప్రకారం ఇంట్లో పూల మొక్కలు ఉంటే ఒత్తిడిని తగ్గించుకోవచ్చు. వీటిని చూస్తూ వాటిని కలుపు తీయడం, చక్కగ పెంచడం వంటివన్నీ కూడా స్ట్రెస్ రిలీఫ్‌గా పనిచేస్తుందట. వీటి సువాసనల వల్ల మానసిక ప్రశాంతత ఉంటుంది. దీంతో పాటు నిద్రపోవడానికి కూడా హెల్ప్ అవుతాయి. ఇంట్లో పూలు మొక్కలు ఉంటే ఆ ఇల్లు ఎంత అందంగా కనిపిస్తుంది. కాబట్టి, ఇంట్లో ఈ మొక్కలు పెంచండి. చూడడానికి చాలా అందంగా ఉంటుంది. అదే విధంగా, ఆ మొక్కలకి పూలు పూచినప్పుడు మీరేదో సాధించినట్లుగా ఆనందాన్నిస్తుంది. గాలిని ప్యూరిఫై.. చుట్టూ ఉన్న గాలిని ప్యూరిఫై చేయడంలో ఈ మొక్కలు బాగా హెల్ప్ చేస్తాయి. ఇవి మంచి శ్వాసని కూడా అందిస్తాయి. దీంతో పాటు వాటిని మీరు చూసుకోవడం ఓ రకమైన రెస్పాన్సిబుల్‌గా ఫీల్ అవుతారు. పూలు ఉంటే ఆ చుట్టూ సీతాకోకచిలుకలు వస్తాయి. వాటిని చూడగానే చాలా అందంగా అనిపిస్తాయి. మనసు బాలేనప్పుడు ఇలాంటివి ఓ పాజిటివిటీని అందిస్తాయి. దీంతో పాటు.. మొక్కలు మీ చుట్టూ ఉండే వెదర్‌ని కూడా బ్యాలెన్స్‌గా ఉంచుతాయి. మరీ వేడిగానూ మరీ చల్లగానూ లేకుండా చేస్తాయి.

# చుండ్రు సమస్య తగ్గట్లేదా..?











చుండ్రు సమస్య కారణంగా చాలా మంది బాధపడుతుంటారు. కొన్ని టిప్స్ ఫాలో అయితే.. ఇంట్లో చుండ్రు సమస్యను దూరం చేసుకోవచ్చు.

చుండ్రు.. చాలామంది ఎదుర్కొనే సాధారణ సమస్య. అమ్మాయిలనే కాదు, అబ్బాయిలు కూడా ఈ సమస్య కారణంగా ఇబ్బంది పడుతుంటారు. వాతావరణంలో కలిగే మార్పులు, మన శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో జరిగే మార్పులు, జుట్టును సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడం, జుట్టు ఆరకముందే జడ వేసుకోవడం వంటి కారణాల వల్ల చుండ్రు ఏర్పడే అవకాశం ఉంది. చుండ్ర కారణంగా.. దురద, జుట్టు నిర్జీవంగా మారడం, జుట్టు విపరీతంగా రాలుతుంది. చుండ్రు సమస్యను చెక్ పెట్టడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.?

టీ ట్రీ ఆయిల్..టీ ట్రీ ఆయిల్‌లో యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణమయ్యే.. ఫంగస్‌ను తొలగించడానికి తోడ్పడుతుంది. కొబ్బరి, ఆలివ్ ఆయిల్ వంటి క్యారియర్ ఆయిల్‌లో కొన్ని చుక్కల టీ ట్రీ ఆయిల్ మిక్స్ చేసి, దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని గంట పాటు ఆరనిచ్చి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్రు సమస్యకు చెక్ పడుతుంది.

యాపిల్ సైడర్ వెనిగర్.. యాపిల్ సైడర్ వెనిగర్ స్కాల్ప్‌ని సమతుల్యం చేస్తుంది. ఇది చుండ్రు పెరుగుదలకు దోహదపడే.. ఈస్ట్ పెరుగుదలను తగ్గిస్తుంది. ఆపిల్ సైడర్ వెనిగర్, నీళ్లను సమాన భాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. దీన్ని తలకు అప్లై చేయండి. దీన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనిచ్చే.. తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు రిపీట్ చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కలబంద.. కలబందలో సీథింగ్, యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి చుండ్రు వల్ల కలిగే దురద, పొట్టును తగ్గించడానికి తోడ్పడతాయి. తాజా కలబదం గుజ్జును తలకు అప్లై చేసి సున్నితంగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత సున్నితమైన షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

పెరుగు, నిమ్మరసంతో.. చుండ్రు సమస్యను తగ్గించడానికి పెరుగు, నిమ్మరసం ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. ఇందుకోసం నాలుగు టేబుల్‌స్పూన్ల హెన్నా పొడిలో రెండు టేబుల్‌స్పూన్ల నిమ్మరసం వేసి కలపాలి. ఆపై ఆ మిశ్రమంలో పెరుగు వేస్తూ పేస్ట్ అయ్యేంత వరకు ఉండలు లేకుండా మృదువుగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకొని అరగంట పాటు ఉంచుకోవాలి. ఇప్పుడు గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. చుండ్రు సమస్య దూరం అవుతుంది.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె స్కాల్ప్‌కు తేమనందిస్తుంది. కొబ్బరి నూనె మాడును తేమగా ఉంచుతుంది, ఈస్ట్ పెరుగుదలను నివారిస్తుంది, చివరికి చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను డబుల్ బాయిల్ మెథడ్‌లో వేడి చేసి.. తలకు మసాజ్ చేయండి. రాత్రంతా అలాగే ఉంచి, మరుసటి రోజు ఉదయం మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

వేప నూనె.. వేప నూనెలో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇవి చుండ్రుకు కారణం అయ్యే.. ఫంగస్‌ను తొలగిస్తాయి. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి క్యారియర్ ఆయిల్‌లో.. కొన్ని చుక్కల వేప నూనె మిక్స్ చేసి తలకు అప్లై చేసి మసాజ్ చేయండి. దీన్ని గంటపాటు అలానే ఉంచి.. తేలికపాటి షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. చుండ్ర సమస్య దూరం అవుతుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ఫిట్‌నెస్ మెరుగుపడితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుందా..



పురుషులు.. వార్షిక కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను మూడు శాతం లేదా అంతకంటే ఎక్కువ పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పును దాదాపు 35 శాతం తగ్గించవచ్చని ఓ తాజా అధ్యయనం స్పష్టం చేసింది. ప్రోస్టేట్ క్యాన్సర్ పురుషులలో వచ్చే రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, 2020లో 10 మిలియన్ల మంది ప్రజలు ప్రోస్టేట్ క్యాన్సర్ కారణంగా మరణించారు. అదే ఏడాది, ప్రపంచవ్యాప్తంగా 1.41 మిలియన్ల మంది వ్యక్తులు ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. ఇది ప్రపంచంలో నాల్గవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా గుర్తించారు.ప్రోస్టేట్ గ్రంధి వాల్‌నట్ సైజ్‌లో ఉంటుంది. పురుషులలో పునరుత్పత్తికి ప్రోస్టేట్ గ్రంథే కీలకం. టెస్టిస్ స్పెర్మ్ ఉత్పత్తి చేస్తే.. అవి తేలికగా ఈదుతూ వెళ్లేందుకు అవసరమైన లిక్విడ్ ప్రోస్టేట్ గ్రంథి ఉత్పత్తి చేస్తుంది. స్మెర్మ్.. ఎగ్ దగ్గరకు వెళ్లే వరకు అవి చనిపోకుండా ప్రోటీన్లూ, ఎంజైములూ, గ్లూకోజూ, కాస్తంత కొవ్వుల సాయంతో ఈ లిక్విడ్ రక్షిస్తుంది. ప్రోస్టేట్ గ్రంధిలోని కణాలు నియంత్రణలో లేనప్పుడు ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంది. మేయో క్లినిక్ ప్రకారం, ప్రోస్టేట్‌లోని కణాల్లో మార్పులు జరిగినప్పుడు ఇది వచ్చే అవకాశం ఉంది. ఇలా అసాధారణంగా పేరుకుపోయిన కణాలు కణితిని ఏర్పరుస్తాయి, ఇది మొదట సమీపంలోని కణజాలంపై దాడి చేస్తుంది.

అధ్యయనం ఏమి చెబుతోంది.. బ్రిటిష్ జర్నల్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ జర్నల్‌లో ప్రచురించిన ఈ అధ్యయనం ప్రకారం, పురుషులు తమ ఫిట్‌నెస్ స్థాయిని మెరుగుపరచుకోవడానికి ప్రయత్నిస్తే.. ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే ముప్పు తగ్గుతుంది. ప్రతి ఏడాది 3 శాతం కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్‌ను పెంచితే.. ప్రోస్టేట్ క్యాన్సర్ ముప్పు 35 శాతం తగ్గుతుందని ఈ అధ్యయనం పేర్కొంది. అధ్యయనం కోసం, పరిశోధకులు శారీరక శ్రమ, జీవనశైలి, ఆరోగ్యం, శరీర ద్రవ్యరాశి, ఎత్తు.. కనీసం రెండు కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పరీక్షల ఫలితాలను పరిశీలించారు. మొత్తం 181,673 మందిలో.. 57, 652 మంది మగవారిలో సైక్లింగ్ చేస్తుండగా పరిశీలించారు. ఇది తీవ్రమైన వ్యాయామం చేసేటప్పుడు వారు ఎంత ఆక్సిజన్‌ను ఉపయోగించారో నిర్ణయించడంలో సహాయపడింది. వారు ఆక్సిజన్‌ను ఎక్కువగా ఉపయోగించినట్లయితే, వారు మెరుగైన ఫిట్‌నెస్ స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. ఈ ఫలితాలను ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చిన పురుషులతో పరిశీలించారు.

సగటున 7 సంవత్సరాల కాలంలో, 592 మంది పురుషులు (మొత్తం నమూనాలో 1 శాతం) ప్రోస్టేట్ క్యాన్సర్‌తో బాధపడుతున్నారని, 46 (0.08 శాతం) వారు వ్యాధితో మరణించారని అధ్యయనం కనుగొంది. కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్ పెరిగిందా, స్థిరంగా ఉందా లేదా పడిపోయిందా అనే దాని ప్రకారం పాల్గొనేవారిని వర్గీకరించినప్పుడు, ఫిట్‌నెస్ క్షీణించిన వారి కంటే సంవత్సరానికి 3 శాతం లేదా అంతకంటే ఎక్కువ ఫిట్‌నెస్ మెరుగుపడిన వారికి ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం 35 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం గుర్తించింది. అయితే, ఇది కేవలం పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమేనని, కారణ కారకాలను స్థాపించలేమని, ఒక వ్యక్తి కార్డియోస్పిరేటరీ ఫిట్‌నెస్, క్యాన్సర్ ప్రమాదం రెండింటిలోనూ జన్యుపరమైన అంశాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని పరిశోధకులు తెలిపారు.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే.

# వెల్లుల్లిని ఇలా తింటే కొలెస్ట్రాల్ తగ్గి చాలా సమస్యలు దూరం..











వెల్లుల్లి ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని కాల్చి తింటే మరీ మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యల్ని దూరం చేయడంలో కూడా ఇది హెల్ప్ చేస్తుంది. పెళ్లి ఎప్పుడవుతుంది? ప్రేమ వివాహమా లేదా పెద్దలు కుదిర్చినదా?? దాంపత్య జీవితం ఎలా ఉంటుంది?? జ్యోతిష్కుడుని అడిగి తెలుసుకోండి. ఎన్నో అద్భుత ఔషధ గుణాలున్న వెల్లుల్లి తినడం అంటే అందరికీ ఇష్టం ఉండదు. ఘాటుగా ఉండే ఈ వెల్లుల్లి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల సీజనల్ సమస్యలు కూడా దూరమవుతాయి. మరీ ముఖ్యంగా దీనిని కాల్చి తింటే మరీ మంచిది. పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఎలా కాల్చాలి.. వెల్లుల్లిని కాల్చడానికి ఓవెన్, గ్యాస్ వాడొచ్చు. వెల్లుల్లి పై భాగాన్ని కొద్దిగా కట్ చేయండి. దీనిపై ఆలివ్ ఆయిల్ వేసి ఉప్పు, నల్లమిరియాల పొడి జల్లి తక్కువ మంటపై కాల్చి తినండి. ఇలా రెండు నుంచి 3 రెబ్బలు తినడం మంచిది. దీని వల్ల కలిగే లాభాలు ఏంటంటే..

గుండె ఆరోగ్యం.. హైబీపి కారణంగా ఎక్కువగా గుండె సమస్యలు, స్ట్రోక్స్ వంటివి వస్తాయి. అలా కాకుండా ఉండాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం గుండె ఆరోగ్యంగా ఉండేందుకు హైబీపిని కంట్రోల్ చేయాలి. వెల్లుల్లిలోని ప్రత్యేక గుణాలు హైబీపిని కంట్రోల్ చేసి గుండెని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెడు కొలెస్ట్రాల్ దూరం.. వెల్లుల్లి జీర్ణమయ్యాక దాని భాగంలో రక్తంలో కరిగిపోతాయి. వీటికి చెడు కొలెస్ట్రాల్‌ని కరిగించే శక్తి ఉంటుంది. దీనిని తీసుకోవడం కొలెస్ట్రాల్ వచ్చే సమస్యలు కూడా దూరమవుతాయి.

జలుబు, దగ్గు దూరం.. వెల్లుల్లిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల ఇమ్యూనిటీ బలంగా మారుతుంది. కొన్ని ఆరోగ్య సమస్యలకి కారణమయ్యే బ్యాక్టీరియా, వైరస్‌తో పోరాడతాయి. దీంతో దగ్గు, జలుబు వంటి సమస్యలు దూరమవుతాయి.

జీవన నాణ్యత పెరగడం.. కొన్ని చైనీస్ అధ్యయనాల ప్రకారం వెల్లుల్లి తినేవారు, తినని వారి కంటే ఎక్కువ కాలం జీవిస్తారని తేలింది. దీంతో పాటు వృద్ధాప్య లక్షణాలు కూడా దూరమవుతుంది.

డీటాక్స్.. శరీరాన్ని డీటాక్స్ చేయడంలో ఈ వెల్లుల్లి బాగా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తినడం వల్ల అల్జీమర్స్, డిమోన్షియా వంటి సమస్యలు దూరమవుతాయి. అథ్లెట్ల పనితీరు కూడా మెరుగ్గా మారుతుంది. ఎముకలు బలంగా మారతాయి.

# అల్లం టీ రోజూ తాగితే.. ఈ ప్రయోజనాలు మీ సొంతం..!



మన వంటింట్లో ఉన్న గొప్ప ఔషధాలల్లో అల్లం కూడా ఒకటి. దీన్ని మనం వంటల్లో ఎక్కువగా వినిగిస్తూ ఉంటారు. అల్లాన్ని వంటల్లోనే కాదు.. సంప్రదాయ ఔషధాల తయారీలోనూ వాడుతుంటారు. అల్లంలోని పోషకాలు, ఔషధ గుణాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు అంటున్నారు. అల్లంలో ఉండే జింజెరోల్, షోగోల్, జింజెరోన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు.. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్‌గా పనిచేస్తాయి. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు మెండుగా ఉంటాయి. అల్లంలో కార్బోహైడ్రేట్లు, ఫైబర్, విటమిన్ బీ3, బీ6, సీ, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్పరస్, జింక్, ఫొలేట్, నియాసిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అల్లం టీ తరచు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు. అవంటో ఈ స్టోరీలో చూద్దాం. యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి..

అల్లం టీలో ఉండే జింజెరాల్‌కు శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. తరచు అల్లం టీ తీసుకుంటే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్, మంట, వాపును తగ్గిస్తుంది. అల్లం అర్థరైటిస్, కండరాల నొప్పి వంటి సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. ఇది గుండె సమస్యలు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల ముప్పును తగ్గిస్తుంది. జీర్ణక్రియకు తోడ్పడుతుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. అల్లం టీ జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారం కదలికను వేగవంతం చేస్తుంది. అల్లంలోని సమ్మేళనాలు జీర్ణక్రియను ప్రేరేపించి.. అజీర్ణం, ఉబ్బరం, వికారం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది.. అల్లం టీ యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. దీనిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు.. శరీరంలోని హానికరమైన ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. అల్లం టీ తరచు తాగితే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది. అల్లం నెలసరి సమయంలోని లక్షణాలను తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని యాంటీఇన్ఫ్లమేటరీ గుణాలు.. కడుపు నొప్పి, తిమ్మిరి వంటి సమస్యలను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు నెలసరి సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటుంటే.. అల్లం టీ తాగితే, ఉపశమనం లభిస్తుంది. అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, కీమోథెరపీ-ప్రేరిత వికారం వంటి వాటిని తగ్గించడానికి తోడ్పడుతుంది. అల్లంలోని సమ్మేళనాలు.. కడుపుని శాంతపరచి.. చంచలమైన భావాలను తగ్గిస్తుంది. బరువు కంట్రోల్‌లో ఉంటుంది.. అల్లం టీ తరచు తీసుకుంటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుందని నిపుణులు అంటున్నారు. అల్లంలోని సమ్మేళనాలు జీవక్రియను మెరుగుపరుస్తా యి, ఆకలిని కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి, ఆకలి భావాలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు, వెయిట్ కంట్రోల్‌లో ఉంచుకోవాలనుకునేవారు అల్లం టీ కచ్చితంగా తాగాలని సూచిస్తున్నారు.

# ఒకటికి మించి బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయా?

ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఒకటికి మించి బ్యాంక్ అకౌంట్లు వాడుతున్నారు. అవసరాల రీత్యా, ఉద్యోగాల రీత్యా ఇలా ఏదైనా కారణం కావొచ్చు. ఎక్కువ బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేస్తున్నారు. వీటిల్లో అన్నీ వినియోగిస్తూ ఉండరు. అయితే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే కొన్ని నష్టాలు ఉంటాయి. ఆ ఇబ్బందులు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.
దాదాపు ప్రతి ఒక్కరి దగ్గర ఇప్పుడు బ్యాంక్ ఖాతా ఉంటుంది. ఉద్యోగాలు చేసే వారికి, ఇంకా పింఛన్లు తీసుకునే వారికి, చదువుకునే వారికి స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ వంటి వాటి కోసం అకౌంట్లు ఓపెన్ చేస్తున్నారు. ఉద్యోగాలు చేసే వారు మాత్రం జాబ్ మారితే దాదాపు కొత్త అకౌంట్ ఓపెన్ చేయాల్సిన పరిస్థితులు ఉంటాయి. అయితే ఇప్పుడు అధిక బ్యాంక్ అకౌంట్లు ఉండటం వల్ల కలిగే ఇబ్బందులేంటో చూద్దాం. చాలా మంది ఉద్యోగాలు మారుతుంటారు. అక్కడి యజమాని వారితో టైఅప్ అయిన బ్యాంకులో శాలరీ అకౌంట్స్ ఓపెన్ చేయిస్తుంటారు. ఇంకా వ్యాపారం, పెట్టుబడులు వంటి వాటి కోసం అదనపు ఖాతాల్ని కలిగి ఉంటారు.



అలాంటప్పుడు బ్యాంక్ అకౌంట్లు పెరిగిపోతుంటాయి. అకౌంట్ హోల్డర్‌కు లాకర్ అవసరం పడినప్పుడు.. ఖాతా ఉన్న బ్యాంకులో లాకర్ దొరక్కపోవచ్చు. అప్పుడు కస్టమర్ వేరే బ్యాంకును ఆశ్రయించి అక్కడ ఖాతా అకౌంట్ తెరవాల్సి ఉంటుంది. ఇలా సేవింగ్స్ అకౌంట్లు పెరిగిపోతుంటాయి. చాలా మంది తమ జీవిత కాలం పూర్తయ్యేలోగా ఒక్క పెద్ద రుణమైనా తీసుకుంటుంటారు. హోం లోన్, బిజినెస్ లోన్, పర్సనల్ లోన్ ఇలా ఏదైనా కావొచ్చు. వడ్డీ రేట్లు సహా ఇతర ఛార్జీలు తక్కువగా ఉండే బ్యాంకుల కోసం వెతుకుతుంటారు. అప్పుడు ఆ బ్యాంకులో అకౌంట్ తెరవాల్సి రావొచ్చు. దాదాపు అన్ని సేవింగ్స్ అకౌంట్లలో కనీస మొత్తం నగదు నిల్వ చేయాల్సి ఉంటుంది. మినిమం బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకపోతే చాలా బ్యాంకులు నాన్ మెయింటెనెన్స్ ఛార్జీలు విధిస్తుంటాయి. కొన్ని బ్యాంకుల్లో రూ. 1000 కనీస బ్యాలెన్స్‌గా ఉంటే.. ఇంకొన్ని బ్యాంకుల్లో రూ. 25 వేల వరకు కూడా ఉంది.
ఇంకా బ్యాంక్ అకౌంట్లకు డెబిట్ కార్డు ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు సహా బ్యాంకుల్ని బట్టి ఎన్నో రకాల ఛార్జీలు ఉంటాయి. మీ దగ్గర ఎన్ని అకౌంట్లు ఉంటే అన్ని ఛార్జీలు చెల్లించాల్సిందే. శాలరీ అకౌంట్ జీరో బ్యాలెన్స్ అకౌంట్ అయినా దీనితో పెద్దగా ప్రయోజనాలు ఉండవు.
ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉన్నప్పుడు మీరు కాస్ట్ టు బెనిఫిట్ విశ్లేషణ చేయాలి. ప్రతి బ్యాంక్ అకౌంట్ నిర్వహించేందుకు ఎంత డబ్బు కావాలి? మొత్తం సంవత్సరం ఛార్జీలు ఎంత ఉంటాయి? అనేది ముందే చెక్ చేసుకోవాలి. అప్పుడు ముఖ్యమైన కొన్ని అకౌంట్లను మాత్రమే నిర్వహించుకోవచ్చు. అప్పుడు ఛార్జీల భారం తప్పించుకోవచ్చు. డబ్బుల పట్ల నియంత్రణ ఉంటుంది.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..

ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి అదిరే శుభవార్త. విద్యుత్తు వాహనాలపై రాయితీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో ఫేమ్–2 రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగిస్తోంది. ఆ వివరాలు ఓసారి తెలుసుకుందాం.
దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు మంచి డిమాండ్ ఉంది. ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైక్స్, ఆటోలు, కార్లు కొనుగోళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్–2పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా రాయితీలు కల్పిస్తోంది. ఇప్పుడు ఈ ఫేమ్ 2 పథకాన్ని మరో నాలుగు నెలల పాటు పొడిగిస్తున్నట్లు సమాచారం. అందుకోసం అదనంగా రూ. 500 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ స్కీమ్ 2024 మార్చి 31 తో ముగియనుంది. ఈ క్రమంలో ఈ రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగించాలని కేంద్రం నిర్ణయం



తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి.
ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫేమ్ 2 రాయితీ పథకాన్ని తాత్కాలికంగా పొడిగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నట్లు సీఎన్‌బీసీ– టీవీ 18 వెల్లడించింది. విద్యుత్తు వాహనాల విక్రయాలు క్రమంగా పుంజుకుంటున్న క్రమంలో ఈ పథకాన్ని తొలగించడం ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ధరలు పెరగడంతో విక్రయాలు ఒక్కసారిగా పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నాయి.
ఫేమ్– పేరిట ఇప్పటికే రెండు విడతల్లో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లకు రాయితీలు అందించింది కేంద్ర ప్రభుత్వం. ఫేమ్– 3 ని కూడా తీసుకొచ్చే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సైతం పంపించింది. రూ. 12,600 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తాజాగా ఫేమ్– 2 పొడిగింపు నేపథ్యంలో ఫేమ్– 3 రాయితీ పథకానికి సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆమోదం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫేమ్– 3 దాదాపు రెండేళ్ల పాటు అమలులో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ ట్రక్కులు, ట్రాక్టర్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలకు రాయితీలు అందించేందుకు ఫేమ్ 3 తీసుకురానుంది. వాహన్ వెబ్‌సైట్ ప్రకారం 2024 ఫిబ్రవరిలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 24 శాతం పెరిగాయి. 2023, ఫిబ్రవరి నెలలో 66,053 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి.. ఈ సారి అవి 81,963 యూనిట్లకు పెరిగింది. ఈ ఆర్థిక 2023–24 ఏడాదిలో 8 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయి. అందులో ఎక్కువగా టూ వీలర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఎక్కడెక్కడ గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయంటే?

భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండగలు, శుభకార్యాలు, ఇతర వేడుకల సమయాల్లో గోల్డ్ ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బంగారం రేట్లు తనిష్క్, కల్యాణ్ జువెల్లర్స్, మలబార్ గోల్డ్, జోయాలుక్కాస్ ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం. బంగారం రేట్లు కొండెక్కుతున్నా యి. ఇటీవలి కాలంలో వరుసగా భారీగా పెరిగి ఆల్ టైమ్ హైకి చేరిన సంగతి తెలిసిందే. గురువారం రోజు మరోసారి భారీగా పెరిగాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను జూన్ సమీక్షలో తగ్గించొచ్చని సంకేతాలు వచ్చాయి. ఈ కారణంతోనే బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచితే యూఎస్ డాలర్, బాండ్ ఈల్డ్స్ గిరాకీ పెరిగి బంగారానికి విలువ తగ్గుతుంటుంది. అప్పుడు రేట్లు పడిపోతుంటాయి. అదే ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించిన సమయంలో.. బంగారానికి విలువ పెరిగి రేట్లు కూడా పెరుగుతుంటాయి. ఇప్పుడు ఫెడ్ అంచనాల నేపథ్యంలోనే గోల్డ్ రేట్లు జీవన కాల గరిష్టాల్లో కదలాడుతున్నాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీలో బంగారం ధర గురువారం రోజు 10 గ్రాములకు రూ. 65,298కి చేరుకుంది. మార్చి మొదటి వారంలోనే రూ. 2700 మేర పెరగడం గమనార్హం. దీంతో బంగారం కొనాలనుకునేవారికి షాక్ మీద షాక్ తగులుతుందని చెప్పొచ్చు. బంగారంధరలు ఒక్కో చోటు ఒక్కోలా ఉంటాయని చెప్పొచ్చు. రాష్ట్రాన్ని బట్టి.. నగరాన్ని బట్టి.. క్యారెట్స్‌ను బట్టి.. ఇంకా షాపుల్ని బట్టి కూడా గోల్డ్ రేట్లలో వ్యత్యాసం ఉంటుందని చెప్పొచ్చు. దేశంలోని 4 ఫేమస్ జువెలరీ బ్రాండ్లలో పసిడి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.
గోల్డ్ జువెలరీని షాపుల్లో 22 క్యారెట్లకు చెందినవాటినే విక్రయిస్తారన్న సంగతి తెలిసిందే. తనిష్క్ జువెల్లరీలో ప్రస్తుతం 22



క్యారెట్స్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 62,290 గా ఉంది. మలబార్ గోల్డ్‌లో బంగారం ధర 22 క్యారెట్లపై తులానికి రూ. 60,100 గా ఉంది. జోయాలుక్కాస్, కల్యాణ్ జువెల్లర్స్‌లో కూడా పుత్తడి ధర రూ. 60,100 వద్దే ఉంది. 24 క్యారెట్ల బంగారాన్ని ప్యూర్ గోల్డ్ అని పిలుస్తారు. ఇది బంగారు ఆభరణాలు తయారు చేసేందుకు వీల్లేకుండా ఉంటుంది. ఆభరణాలు తయారు చేసేందుకు 22 క్యారెట్స్ గోల్డ్ ఉపయోగిస్తుంటారు. దీనిలో 91.6 శాతం గోల్డ్ ఉంటుంది. జువెల్లర్స్‌లో 18 క్యారెట్స్, 14 క్యారెట్ల బంగారం కూడా కొనుగోలు చేయొచ్చు. ఈ ధర 22 క్యారెట్ల బంగారం ధర కంటే తక్కువగానే ఉంటుంది.

# మహిళల కోసం స్పెషల్..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బ్యాంకులు మహిళల ఆర్థికాభి వృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం వివిధ రకాల సంక్షేమ, ఆర్థికాభివృద్ధి కోసం వివిధ రకాల పథకాలను అమలు చేస్తున్నాయి. వర్గాల వారీగా చాలా రకాల పథకాలు తీసుకొస్తుంటాయి. అయితే, అందులో కొన్ని మాత్రమే ప్రజలకు చేరువవుతున్నాయి. చాలా పథకాల పేర్లు కూడా ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. అలాగే ప్రభుత్వాలు, బ్యాంకులు మహిళా సాధికారత కోసం ఎన్నో రకాల పథకాలను అందిస్తున్నాయి. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అందిస్తున్న ఈ పథకాల గురించి ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓసారి తెలుసుకుందాం.
ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. అందులో భాగంగా వారికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయి. సేవింగ్స్ ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డులు, రుణాలు వంటి ఎన్నో రకాల ప్రత్యేక పథకాలను తీసుకొచ్చి లబ్ధిచేకూ రుస్తున్నాయి. అలాగే బ్యాంకులు సైతం వివిధ రకాల స్కీమ్స్, ప్రత్యేక ఆఫర్ల ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నాయి. మహిళాసాధికారత కోసం దేశీయ అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్త్రీ శక్తి స్కీమ్ తీసుకొచ్చింది. దీని ద్వారా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు రూ.50 లక్షల వరకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది. మరోవైపు.. ఓరియంటల్ బ్యాంక్ మహిళా వికాస్ యోజన పేరుతో మహిళల చిన్న వ్యాపారాలకు రూ. 25 లక్షల వరకు ఎలాంటి కొల్లాటరల్ లేకుండా రుణాలు ఇస్తోంది. అలాగే భారతీయ మహిళా బ్యాంక్, అన్నపూర్ణ స్కీమ్ వంటివి సైతం మహిళల కోసం తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు స్కీమ్ ద్వారా వ్యాపారాలకు కావాల్సిన రుణాలు, గ్రాంట్లను అందించడంతో పాటు శిక్షణ సైతం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. అలాగే మహిళా శక్తి కేంద్రాల ద్వారా కూడా నైపుణ్యాభి వృద్ధిలో శిక్షణ ఇస్తోంది. వీటి ద్వారా మహిళలు ఉపాధి పొందేందుకు కృషి చేస్తోంది. అలాగే మహిళా ఇ–హాత్ ద్వారా తమ వ్యాపారాలు, ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తోంది. అలాగే ముద్రా లోన్స్ లో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది. ప్రధాన మంత్రి రోజ్గార్ యోజన, మహిళా ఉద్యమ్ నిధి, ఉద్యోగిని స్కీమ్స్, లక్‌పతిదీదీ స్కీమ్ వంటివి తీసుకొచ్చింది కేంద్రం. మహిళా సాధికారత కోసం చాలా రకాల పథకాలు అందిస్తోంది. పెట్టుబడుల విషయానికి వస్తే.. మహిళా సమ్మాన్ బచత్ పత్ర యోజన ప్రకటించారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్. ఈ స్కీమ్ ద్వారా 7.5 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే 10 ఏళ్లలోపు ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ తీసుకొచ్చారు. దీని ద్వారా 8.2 శాతం మేర వడ్డీ కల్పిస్తోంది. అలాగే మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా రెండేళ్ల డిపాజిట్లపై అధిక వడ్డీ కల్పిస్తోంది. వీటితో పాటు నెలవారీ కనీస బ్యాలెన్స్, బ్యాంక్ లావాదేవీల్లో ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తున్నాయి బ్యాంకులు. వివిధ రకాల లోన్ల ప్రాసెసింగ్ ఫీజు, వడ్డీ రేట్లపైనా పలు బ్యాంకులు డిస్కౌంట్స్ అందిస్తున్నాయి.

# 217 సార్లు కోవిడ్ టీకా వేయించుకున్న 62 ఏళ్ల వ్యక్తి...

నాలుగేళ్ల కిందట ప్రపంచంపై కరోనా మహమ్మారి దాడిచేసి లక్షల మంది ప్రాణాలను తీసింది. ఈ వైరస్ బారినపడి కోట్లాది మంది బాధితులయ్యారు. కోవిడ్–19ను అడ్డుకోడానికి యుద్ధ ప్రాతిపదికన అన్ని దేశాలు టీకాల కోసం ప్రయోగాలు మొదలుపెట్టాయి. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, వ్యాక్సిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాక్సిన్లు రావడంతో జనం కుదుటపడ్డారు. కానీ, వీటి వల్ల కూడా దుష్ప్రభావాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగింది. కానీ, దీనికి విరుద్ధంగా ఓ వ్యక్తి 200 డోస్‌లు తీసుకున్నాడు.ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేసిన కరోనా మహమ్మారిని నిలువరించే టీకా అందుబాటులోకి రాగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు డోస్‌లు వేసుకుని, తరువాత బూస్టర్ డోసుపై చాలా చర్చ జరిగింది. కానీ, అయితే జర్మనీకి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 2017సార్లు కోవిడ్–19 టీకా తీసుకున్నాడు. కేవలం 29 నెలల వ్యవధిలోనే ప్రయివేట్‌గా టీకా తీసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోనీ 62 ఏళ్ల అతడు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా తీసుకున్నాడా? అంటే అదీకాదు. వైద్య సలహాలకు విరుద్ధంగా ఇలా చేసినట్టు ఈ కేసు గురించి ది లాన్సెట్ ఇన్ఫెక్టిసియస్ డిసీజెస్ జర్నల్ ప్రచురించింది. ఆయన తీసుకున్న 217 డోసుల్లో 134 అధికారిక వర్గాల ద్వారా తీసుకున్నట్టు ధ్రువీకరించారు. మిగతా 83 మాత్రం ఆయన తనకు తానుగా తీసుకున్నాడు.

**కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణ మవుతా యి. వీటిలో టీకా తీసుకున్న ప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థ లు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్ వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీ స్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడి లో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.**

అయితే, ఆయనకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ ఎదురు కాలేదని ఎర్లాంజెన్–న్యూరెంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు చెప్పారు. 'ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్నాం' అని ఆ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కిలియన్ స్కోబర్ పేర్కొన్నారు. "మేం ఆయనను వివిధ పరీక్షల కోసం ఎర్లాంజెన్ యూనివర్సిటీకి రప్పించాం.. ఆయన కూడా ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో ఆసక్తి చూపారు. ఆయన నుంచి రక్తం, లాలాజాల నమూనాలను సేకరించాం" అని డాక్టర్ కిలియన్ స్కోబర్ తెలిపారు.
వీటితోపాటు గతంలో ఆయన నుంచి వైద్య పరీక్షల కోసం తీసుకున్న గడ్డకట్టిన రక్త నమూనాలను పరీక్షించారు. "అధ్యయనం సమయంలో మరోసారి ఆయన టీకా తీసుకున్నప్పుడు కూడా మేం రక్త నమూనాలను సేకరించాం" అని చెప్పారు. "టీకాలకు రోగనిరోధక వ్యవస్థ ఎలా ప్రతిస్పందిస్తోందనే విషయాన్ని నిర్ధరించడానికి ఈ నమూనాలను ఉపయోగిస్తాం' అని తెలిపారు.
ఒక వ్యక్తికి 217 సార్లు టీకాలు ఇచ్చారనే



విషయంపై మాగ్దెబర్గ్ నగర పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన 130 సార్లు టీకాలు ఇచ్చినట్టుగా ఆధారాలు సేకరించారు. అయితే దీనిపై ఇప్పటిదాకా నేరాభియోగాలు నమోదు చేయలేదు. కోవిడ్ టీకాలు ఇన్ఫెక్షన్లకు కారణం కావు. కానీ వ్యాధులతో ఎలా పోరాడాలో శరీరానికి నేర్పుతాయి. అయినప్పటికీ, 'హైపర్ వాక్సినేషన్' నియమావళికి నేరుగా ఆపాదించవచ్చా? అనేది అస్పష్టంగా ఉందని పరిశోధకులు హెచ్చరించారు. అల్బెర్ట్ ఐన్‌స్టీన్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమిలీ హ్యాపీ మిల్లర్ మాట్లాడుతూ.. 'సరైన మార్గదర్శకాలను అనుసరించకుండా ఓ వ్యక్తి వందల సంఖ్యలో కోవిడ్ టీకాలు తీసుకోవడం అనేది చాలా అసాధారణ సంఘటన.. టీకా మొదటి మూడు డోస్‌లతో రక్షించిడం వల్ల బహుశా అతడు కోవిడ్ బారినపడకపోవచ్చు. అతని ప్రవర్తన గురించి కూడా మాకు ఏమీ తెలియదు.' అని అన్నారు. ఎంఆర్ఎన్ఏ టీకాలు శరీర కణాలకు వైరస్‌కు సంబంధించిన జెనెటిక్ కోడ్‌ను చూపేలా పనిచేస్తాయి. దీన్ని రోగనిరోధక వ్యవస్థ గుర్తించి కోవిడ్ మీద పోరాటం చేయడం ఎలాగో తెలుసుకుంటుంది. కానీ, పదేపదే టీకాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక వ్యవస్థలోని కొన్ని కణాలు క్రియాశీలతను కోల్పోతాయి. అయితే, ఆశ్చర్యకరంగా ఈ జర్మనీ వ్యక్తిలో అలాంటి లక్షణాలేవీ కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. దీంతోపాటు ఎప్పుడూ కరోనా బారినపడిన లక్షణాలను కూడా గుర్తించలేదు. రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాము ఈ 'హైపర్ వ్యాక్సినేషన్' విధానాన్ని ఆమోదించబోమని పరిశోధకులు తెలిపారు. అయితే జర్మనీ వ్యక్తిపై జరిపిన అధ్యయనం ద్వారా ఎలాంటి తుది నిర్ణయానికీ రాలేకపోయారు గానీ, కొన్ని సూచనలు చేయగలిగారు. "తాజా పరిశోధనల ద్వారా సాధారణ టీకాలతో పాటు మూడు డోసుల వ్యాక్సినేషన్ అనేది ఆమోదనీయమైన విధానమే' అని యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కోవిడ్ టీకాలు సాధారణంగా సమయానుకూలంగా ఇస్తారు. కానీ రోగనిరోధక వ్యవస్థ అతి బలహీనంగా ఉన్న కొంత మందికి ఇతర సమయాల్లో అవసరాన్ని బట్టి అదనపు డోసులు ఇవ్వాల్సి రావచ్చు. ఇలాంటి వారిని జాతీయ ఆరోగ్య సంస్థ సంప్రదించి, అర్హులను గుర్తిస్తుంది.
కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణమవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్‌వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.

# 2035 నాటికి జాబిల్లిపై అణు విద్యుత్ కేంద్రం..

అంతరిక్ష రంగంలో అగ్రదేశాల మధ్య పోటీ తీవ్రతరం అవుతోంది. అయితే, ఇది ఎటువంటి అనర్ధాలకు దారితీ స్తుందోనని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై ఏకంగా అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి రష్యా, చైనాలు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రాజెక్టు ఇప్పటికే పట్టాలెక్కినట్టు ప్రకటన చేశాయి. ఇదే నిజమైతే చంద్రుడిపై 2035 నాటికి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సిద్ధమవుతుంది. గతేడాది రష్యా చేపట్టిన లూనా–25 మిషన్ విఫలమైన విషయం తెలిసిందే. చంద్రునిపై అన్వేషణలో మరో కీలక ముంద డుగు పడింది. మనిషి శాశ్వత నివాస కలను వీలైనంత త్వరగా సాకారం చేయాలని రష్యా, చైనాలు భావిస్తున్నాయి. అందుకు అవసరమైన విద్యుత్ తయారీని సోలార్ ప్యానళ్లు తీర్చలేకపోవచ్చనే ఉద్దేశంతో ఏకంగా అణు విద్యుత్కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చాయి. అందుకోసం ఇప్పటికే సంయుక్త కార్యాచరణను ప్రారంభించాయి. ఈ నిర్మాణాన్ని 2033 నుంచి 2035లోపు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇప్పటికే మొదలైందని రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ చీఫ్ యూరీ బోరిసోవ్ వెల్లడించారు. అయితే, ఇది అనుకున్నంత సులువు కాబోదని యూరీ అంగీకరించారు. కాక పోతే, 'న్యూక్లియర్ స్పేస్ ఎనర్జీ రంగంలో రష్యాకు అపార నైపుణ్యం ఉంది.. ఈ ప్రాజెక్ట్‌కు ఇది బాగా ఉపయోగపడ నుంది... మేం తలపెట్టిన ప్రాజెక్టు చంద్రునిపై మనిషి శాశ్వత ఆవాసం దిశగా కీలక ముందడుగు కానుంది. అక్కడ మున్ముందు ఎదురయ్యే ఇంధన అవసరాలు, డిమాండ్లను తీర్చేందుకు సోలార్ ప్యానళ్లు సరిపోవు... అణు విద్యుతే ఇందుకు సమర్థమైన ప్రత్యామ్నాయం. కాబట్టి బాగా ఆలోచించిన మీదట ఈ ప్రాజెక్టును ప్రారంభించాం' అని ఆయన వివరించారు. కానీ, చంద్రునిపై అణు విద్యుత్కేంద్రం ఏర్పాటు మాటల్లో చెప్పినంత సులువేమీ కాదు. ఇందుకోసం ఇప్పటికే ఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు యూరీ వెల్లడించారు. తొలి దశలో మానవ ప్రమేయం లేకుండా చంద్రునిపై అణు ప్లాంటు స్థాపన ప్రయత్నాలు పూర్తి ఆటోమేటెడ్ పద్ధతిలో సాగు తాయి. ఇందుకోసం ప్రధానంగా రోబోల రంగంలోకి దింపి.. వాటి సాయంతో పని నడిపిస్తారు. స్పేస్ టగ్‌బోట్ పేరిట అణు విద్యుత్‌తో నడిచే వ్యోమనౌకను అభివృద్ధి చేసే యోచనలో రష్యా ఉంది. ఇందులో భారీ అణు రియాక్టర్‌తో పాటు హై పవర్ టర్బైన్లు కూడా ఉంటాయి. విద్యుత్కేంద్రం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని చంద్రునిపైకి దాని ద్వారా పంపుతారు. నిర్మాణ క్రమంలో వెలువడే అంతరిక్ష వ్యర్థాలు తదితరాలను ఈ నౌక శుద్ధి చేస్తుంది. జాబిల్లిపై అణు విద్యుత్కేంద్రం నిర్మాణంలో ఇమిడి ఉన్న అనేక సాంకే తిక సమస్యలను అధిగమించడంలో రష్యా, చైనా తలమున కలయ్యాయి. కానీ, న్యూక్లియర్ పవర్ ప్లాంటును ఎప్పటిక ప్పుడు చల్లబరచడం అత్యంత కఠినమైన సవాళ్లతో కూడు కున్నది. గతేడాది, చంద్రుడిపై అన్వేషణకు రష్యా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లూనా 25 ప్రయోగం విఫలమై ంది. వ్యోమనౌక దక్షిణ ధ్రువాన్ని చేరే క్రమంలో అదుపు తప్పి పేలిపోయింది. ఆ ఎదురుదెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అయినా, అణు కేంద్రం విషయంలో వెనక్కు తగ్గకూడదనే పట్టుదలగా ఉంది. చైనాతో కలిసి మానవసహిత జాబిల్లి యాత్ర, ఆ వెంటనే చంద్రునిపై శాశ్వత కేంద్రం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. చైనా కూడా 2030 నాటికల్లా తొలి వ్యోమగామిని చంద్రునిపైకి పంపడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎర్ర సముద్రంలో కార్గో నౌకపై హౌతీలు క్షిపణి దాడి..

గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని గత అక్టోబరు 8 నుంచి ఇజ్రాయేల్ సైన్యాలు భీకర దాడులు చేస్తున్నాయి. తమ దేశంలోకి చొరబడి మారణహోమా న్ని సృష్టించిన హమాస్ ముష్కరులపై ప్రతీకారంతో ఇజ్రాయేల్ యుద్ధం సాగిస్తోంది. అటు, హమాస్‌కు మద్దతుగా పలు ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు.. ఇజ్రాయేల్, దాని మిత్ర దేశాల కార్యాల యాలు, నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారుల దాడులు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి. కార్గో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నారు. తాజాగా, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. నౌక కూడా దాడిలో దెబ్బతింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారులు ధ్రువీకరించారు.
గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. యెమెన్ నగరం ఎడెన్‌కు 90 కి.మీ దూరంలో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 11.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బార్బడోస్ జెండా ఉన్న ఈ నౌక చైనా నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు వెళ్తున్నట్లు ట్రాకింగ్ డాటా వెల్లడించింది. గాజాపై ఇజ్రాయేల్ దాడులను వ్యతిరేకిస్తూ పాలస్తీనాకు మద్దతుగా గత నవంబరు నుంచి కార్గో నౌకలపై హూతీ తిరుగుబాటుదారులు చేస్తున్న దాడుల్లో ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి. గ్రీస్ యాజమాన్యానికి చెందిన 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌక బార్బడోస్ జెండాతో వెళుతుండగా ఈ దాడి చోటుచేసుకుంది. దీంతో నౌకకు భారీ ఎత్తున నష్టం వాటిల్లినట్లు యాజమాన్యం తెలిపింది. అటు, హౌతీలు మాత్రం తమ హెచ్చరికలను నౌక సిబ్బంది పట్టించుకోలేదని ప్రకటన చేయడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన యెమెన్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయం... అమాయకులైన ముగ్గురు నౌకా సిబ్బంది చనిపోయారని, ఇది చాలా బాధకరమైన అంశమని పేర్కొంది. నౌకలపై పదే పదే హూతీలు నిర్లక్ష్యపూరితంగా దాడులకు పాల్పడుతూ అంతర్జాతీయ వాణిజ్యానికి విఘాతం కలిగిస్తున్నారని మండిపడింది. ఇది వెంటనే ఆపాలని ఉద్ఘాటించింది. దాడి సమాచారం అందిన వెంటనే నౌక, సిబ్బందికి రక్షణగా అమెరికా నేతృత్వంలోని యుద్ధనౌకలు వెళ్లినట్లు సమాచారం.

# కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు

**మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపండి**

**రూ. లక్షల కోట్లు అప్పులు చేసి ఎదురుదాడా?**

**పాలమూరు -రంగారెడ్డిని ఎందుకు పండపెట్టారు**

**ఇవన్ఈన చేసినందుకు సిగ్గుతో తలదించుకోవాలి**

**పెద్దపల్లి జిల్లాలో కూలిన చెక్‌డ్యామ్‌లు పరిశీలన**

**కెసిఆర్ తీరుపై తీవ్ర పదజాలంతో ఉత్తమ్ విమర్శలు**




పెద్దపల్లి: కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి రూ. లక్షల కోట్లు అప్పులు చేసిన వారు ఇప్పుడు మళ్లీ రంకెలు వేస్తున్నారని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ డిజైన్ చేసి.. నిర్మించిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడటం ఆపి.. సిగ్గుతో తలదించుకోవాలని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో ఐదేళ్లలో వాడుకున్న నీరు 70, 80 టీఎంసీలే. రూ.1.80 లక్షల కోట్ల ప్రాజెక్టు నిరుపయోగం కావడం బీఆర్ఎస్ ఘనత. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు అనేది పదేళ్లకు అంగీకరించారు. పాలమూరు, ఎస్ఎల్‌బీసీని బీఆర్ఎస్ పూర్తి చేస్తుంటే ఎవరైనా అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీల కింద ఏటా రూ.16వేల కోట్లు చెల్లిస్తున్నాం. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు పూర్తిగా రాలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రూ.5 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేయకుండానే పాలమూరు ప్రజలకు అన్యాయం చేశారని ఉత్తమ్ విమర్శించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అసత్యాలేనని విమర్శించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ. 27 వేల కోట్లు ఖర్చు పెట్టారని.. అయిన 90 శాతం పనులు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వం రూ.5 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెట్టిందని ఆరోపించారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్విరాన్‌మెంట్ క్లియరేన్స్ రాలేదని చెప్పుకొచ్చారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయకుండా మహబూబ్‌నగర్ ప్రజలను బీఆర్ఎస్ మోసం చేసిందని ధ్వజమెత్తారు సోమవారంపెద్దపల్లి జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంపుల, అడవి సోమనపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలను పరిశీలించారు. ఈ ఘటనపై అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గుంపుల, అడవి సోమనిపల్లి గ్రామాల్లో కూలిపోయిన చెక్ డ్యాంలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించామని తెలిపారు. ఈ పనులను నాసిరకంగా, నాణ్యతలేమితో నిర్మించినా లేదా ఎవరైనా కావాలనే ధ్వంసం చేసినట్లు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని అన్నారు. ఈ విచారణను వేగవంతం చేసి బాధ్యులను గుర్తించాలని ఇప్పటికే విజిలెన్స్ అధికారులను ఆదేశించామని అన్నారు. రైతన్నలకు మేలు చేసే చెక్ డ్యాంలను ఎవరైనా కావాలని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తే ఊపేక్షించబోమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. 'నీటి వాటాలో 71 శాతం మాకు 29శాతం ఏపీకి ఇవ్వాలని మేము పోరాడుతున్నాం. 17 జనవరి 2024, ఫిబ్రవరిలో కేఆర్ఎంబీకి లేఖ ఇచ్చాం. ఇరిగేషన్ కాంట్రాక్టర్ల లిస్ట్ తీయండి. కేసీఆర్ హయంలో లాగా ఏపీ కాంట్రాక్టర్లకు మేము ఇచ్చామా..? హరీశ్‌రావు పేరు మార్చుకుని గోబెల్స్ అని పెట్టుకోవాలి. కాళేశ్వరం విషయంలో పదే పదే అసత్యాలు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు సిగ్గుతో తలవంచుకోవాలి. తెలంగాణ ప్రజల తలను తాకట్టు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలిపోయింది. రాష్ట్రంలో ఇప్పుడున్న ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్. కాళేశ్వరం నుంచి గత ఐదేళ్లలో 70 టీఎంసీల నీళ్లను మాత్రమే ఉపయోగించారు. హరీశ్‌రావు అతి తెలివితేటలు వాడటం ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణా జలాల విషయంలో 2014 నుంచి 2020 వరకు జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీల్లో కేసీఆర్ సంతకాలు పెట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రస్తావించారు.

## ఉగాదికి నంది నాటకోత్సవాలను నిర్వహించే ఆలోచన

**ఎపిలో నిర్మించే చిత్రాలకు రాయితీలు ఇస్తాం**

**జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ్ ఉత్సవాలు**

**పోస్టర్ ఆవిష్కరణచేసిన మంత్రి కందుల దుర్గేశ్**



అమరావతి: వచ్చే ఉగాది నాటికి ఆంధ్రప్రదేశ్‌లో నంది అవార్డులతో పాటు, నంది నాటకోత్సవాలను నిర్వహిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. వీటిని తిరిగి అత్యంత వేడుకగా నిర్వహించాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఈ వేడుకలు నిర్వహించేందుకు
సీఎం చంద్రబాబు కూడా సుముఖంగా ఉన్నారని తెలిపారు. అమరావతిలో 'ఆవకాయ్' ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా దుర్గేశ్ ప్రకటించారు. జనవరి 8 నుంచి 10 వరకు ఈ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు సినిమా సాహిత్యం, కవిత్వం, సంగీతం, నృత్య విభాగాల్లో ఈ వేడుకలు ఉండనున్నాయి. కృష్ణానదీ తీరం పున్నమి ఘాట్, భవానీ ద్వీపంలో వీటికోసం ఏర్పాట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్‌ను మంత్రి కందుల ఆవిష్కరించారు. అనంతరం సినీ పరిశ్రమ గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏపీలో షూటింగ్ జరుపుకొనే చిత్రాలకు ప్రభుత్వం నుంచి మరింత సహకారం ఉంటుంది. నంది అవార్డులు.. నంది నాటకోత్సవాలు జరగాలి. నాటకాన్ని సినిమానూ సమానంగా చూడాలని సీఎం పలుమార్లు చెబుతున్నారు. చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారానికి త్వరలో సినిమాటోగ్రఫీశాఖ ఓ సమావేశం నిర్వహించనుంది. కొత్త సినిమాలు విడుదలైనప్పుడు ఏ రకమైన ఆలోచన చేయాలి? వాళ్ల ఇబ్బందులను తొలగించాలన్న దానిపై ఇందులో మాట్లాడతాం. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ వర్గాలేవీ పాల్గొనడం లేదు. వారితో మరోసారి సమావేశం నిర్వహించి, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వారికి వివరిస్తామని మంత్రి దుర్గేశ్ వివరించారు. బడ్జెట్‌ను బట్టి సినిమాకు సహకారం అందించాలని ఒక ఆలోచన ఉంది. అలాగే ఏపీలో షూటింగ్ చేసిన సినిమాలకు ఇంకొంత సపోర్ట్ చేయాలి. థియేటర్ల నుంచి ఆదాయం తగ్గుతోంది కాబట్టి, ప్రస్తుతం ఉన్న విధి విధానాల ప్రకారం అత్యధిక బడ్జెట్ సినిమాలకు సహకారం అందిస్తున్నాం. ఇక్కడ రెండు వాదనలు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నటీనటుల పారితోషికం కాకుండా సినిమా బడ్జెట్ ఎక్కువగా ఉంటే ఆ సినిమాకు సహకారం ఇవ్వాలని ఒక వాదన నడుస్తోంది. నటీనటులు, సాంకేతిక నిపుణులకు పారితోషికంతో కలిపితే సినిమా బడ్జెట్ అవుతుందన్న మరో వాదన కూడా ఉంది. ఈ రెండింటికీ మధ్యే మార్గంగా ఎలా చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నాం. దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటాం. ఏపీలో ఎక్కువగా షూటింగ్ సినిమాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతాం అని మంత్రి వివరించారు.

## బిర్యానీ తిన్న మత్స్యకారులకు ఫుడ్ పాయిజనింగ్

కాకినాడ: కాకినాడ జిల్లా ఉప్పాడ ప్రాంతంలో విషతుల్య ఆహారం కలకలం రేపింది. తీర ప్రాంతానికి చెందిన కొందరు మత్స్యకారులు అస్వస్థతకు గురవ్వడంతో ఈ విషయం వెలుగుచూసింది. ఉప్పాడ తీర ప్రాంతానికి చెందిన 8 మంది మత్స్యకారుల సమూహం ఇటీవల చేపల లోడింగ్ కోసం బైరవపాలెం వెళ్లారు. తిరిగి వచ్చే సమయంలో ఆకలేసి తాళ్లరేవు సమీపంలో గల ఓ హోటల్లో బిర్యానీ ఆరగించారు. ఫుడ్ పాయిజన్ కావడంతో.. అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో వారిని యు.కొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు స్థానికులు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం పిఠాపురం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించారు. అయితే.. అక్కడి వైద్యులు వీరిని పరీక్షించిన తర్వాత ప్రమాదమేమీ లేదని నిర్ధారించారు. దీంతో బాధితులు సహా వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం.. వారు పిఠాపురంలో చికిత్స పొందుతున్నారు.

## తిరుమల శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్



తిరుమల:ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) ఛైర్మన్ డా. వి. నారాయణన్ సోమవారం తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మేజర్ మిషన్లకు ముందు ఇస్రో అధికారులు తిరుమల దర్శనం చేసుకోవడం సంప్రదాయం. ఈసారి డిసెంబర్ 24న జరగబోయే ముఖ్యమైన లాంచ్‌కు శ్రీవారి ఆశీస్సులు కోరుకున్నట్టు తెలుస్తోంది. నెల 24వ తేదీ ఉదయం 8:54 గంటలకు శ్రీహరికోట నుంచి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం-3 ఎం6 ద్వారా అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్‌మొబైల్ కంపెనీకి చెందిన బ్లూబర్డ్ బ్లాక్-2 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టనున్నారు. ఇది భారత్ నుంచి ఇప్పటివరకు లో ఎర్త్ ఆర్బిట్ లోకి పంపిన అత్యంత బరువైన కమర్షియల్ కమ్యూనికేషన్ ఉపగ్రహం.

## కల్తీ నెయ్యి వ్యవహారం

**చెవిరెడ్డిని విచారించిన సిట్**

అమరావతి: టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీబీఐ ఆధ్వర్యంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ సోమవారం విచారించింది. విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న చెవిరెడ్డిని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు విచారించారు. కల్తీ నెయ్యి కుంభకోణం జరిగిన సమయంలో టీటీడీ బోర్డు సభ్యుడుగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి వ్యవహరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయనను విచారించేందుకు అనుమతి ఇవ్వాలని సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు అనుమతి ఇవ్వడంతో సోమవారం విచారణ చేపట్టారు. విచారణలో అప్పట్లో నెయ్యి కాంట్రాక్టును మార్చిన అంశం, ఆ నిర్ణయం వెనుక ఉన్న కారణాలు, సంబంధిత వ్యక్తులతో జరిగిన చర్చలపై సీబీఐ అధికారులు పలు ప్రశ్నలు సంధించారు. ఈ వ్యవహారానికి సంబంధించి కీలక సమాచారాన్ని చెవిరెడ్డి నుంచి సేకరించినట్లు సమాచారం. ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో
అరెస్టయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే వరుస కేసుల్లో ఆయనపై విచారణ కొనసాగుతుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కల్తీ నెయ్యి కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశముందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

## ఉపాధిహామీ పథకంలో మార్పు సరికాదు

**వెంటనే కేంద్రానికి ఎపి లేఖ రాయాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్**



విజయవాడ: ఉపాధిహామీ చట్టం స్థానంలో జీరాంజీ పథకం తీసుకురావడం సరికాదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సూచించారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు, పేదలు, గ్రామీణ కూలీలు ఎక్కువమంది ఉన్నారని, కొత్త పథకం వల్ల వారందరికీ ఉపాధి పోతుందని తెలిపారు. రాయలసీమలోనూ, ఏజెన్సీ ప్రాంతాల్లోనూ గతంలో ఆకలిచావులు ఉండేవని, ఉపాధిహామీ వల్ల తగ్గాయని తెలిపారు. ప్రస్తుతం 50 రోజులు దొరుకుతున్న పనికి గ్యారంటీ లేకుండా పోతుందని పేర్కొన్నారు. నూతన నిబంధనల వల్ల రాష్ట్రంపై రూ.3000 కోట్ల భారం పడుతుందని వివరించారు. అయినా టిడిపి, వైసిపి నాయకులు నోరెత్తడం లేదని విమర్శించారు. దీనిపై కేంద్రానికి లేఖ రాయడంతోపాటు, రాష్ట్రం నుండి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని కోరారు. దీనికి వ్యతిరేకంగా వామపక్షాలు సోమవారం ఆందోళనకు దిగాయి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ చేపట్టిన చట్ట సవరణను వ్యతరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల వామపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు వెల్లువెత్తాయి.

## రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

**జనవరి నుంచి అభివృద్ధి పనులకు శ్రీకారం పురపాలక శాఖ మంత్రి నారాయణ వెల్లడి**

గుంటూరు:జనవరి నుంచి రాజధాని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు జరుగుతాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ చెప్పారు. మండలంలోని వడ్డమానులో రూ 98.7 లక్షలతో నిర్మించిన రోడ్డును మంత్రి సోమవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ? అమరావతి రాజధాని ప్రపంచంలో టాప్ 5 లో ఉండేలా నిర్మిస్తున్నామన్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములిచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. రాజధానిలోని 29 గ్రామాల్లో జనవరి నుంచి మౌలిక వసతుల పనులు చేపడతామని మంత్రి నారాయణ చెప్పారు. అన్ని గ్రామాల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వరద నీటి కాలువలు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్, స్పోర్ట్స్ సిటీ, రైల్వే లైన్, రైల్వే ట్రాక్ కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు తీసుకుంటామని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. ల్యాండ్ పూలింగ్ కు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, ల్యాండ్ పూలింగ్ కు ఎవరైనా ముందుకు రాకుంటే అప్పుడు భూసేకరణ పై నిర్ణయం తీసుకుంటామన్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం

**మంచిర్యాలలో ముగ్గురు, ఖమ్మంలో ఒకరు మృతి**

మంచిర్యాల/ఖమ్మం: రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. అధిక వేగం, నిర్లక్ష్యమైన డ్రైవింగ్ కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన వారు తిరిగి వచ్చే వరకు నమ్మకం లేకుండాపోతున్న పరిస్థితి. అసలు ప్రమాదం ఎక్కడి నుంచి వస్తుందో తెలియడం లేదు. పెద్ద ప్రమాదాలు జరిగి ప్రాణాలతో బయటపడి మృత్యుంజయులుగా ఉన్న వారు ఎందరో ఉండగా.. చిన్న ప్రమాదాలకు ప్రాణాలు కోల్పోయిన వారు ఉన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినా కూడా ఎక్కడో చోట ప్రమాదాలు జరిగి అనేక మంది మరణిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం మంచిర్యాల, ఖమ్మంలలో జరిగిన రెండు వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మృత్యువాత పడ్డారు. తాజాగా మంచిర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. జిల్లాలోని ఇందారం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న బొలెరోను వేగంగా దూసుకొచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. వరి నాట్లు వేసేందుకు మహారాష్ట్ర నుంచి కరీంనగర్ జిల్లాకు 23 మంది కూలీలు బొలెరోలు వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇందారం క్రాస్ వద్ద బొలెరో వాహనం కొద్దిసేపు ఆగింది. ఇంతలో అనుకోని ప్రమాదం వారిని వెంటాడింది. ఓ లారీ అతి వేగంగా దూసుకొచ్చి బొలెరోను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఖమ్మం రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన సోమవారం ఎదులాపురం మున్సిపాలిటీలో చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాయిడుపేట బైపాస్ రోడ్డు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న పాముల కేశవులు అనే ద్విచక్ర వాహనదారుడిని ఖమ్మం నుంచి నాయుడు పేట వైపుగా వస్తున్న ఆర్టిసి బస్సు ఢీ కొట్టింది. దింతో తీవ్ర గాయాలపాలైన కేశవులు అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఖమ్మం రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యాశాల మార్చురికి తరలించారు.

## ఇస్రో మరో భారీ ప్రయత్నం

**24 బాహుబలి రాకెట్ ప్రయోగం**



నెల్లూరు: సతీశ్ థావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రం మరో ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 24వ తేదీన మరో అతిపెద్ద బాహుబలి రాకెట్ ప్రయోగానికి ముహూర్తం ఖరారు చేశారు. 24న ఉదయం 8:54గంటలకి బాహుబలి రాకెట్‌ను నింగిలోకి ప్రయోగించనున్నారు. ఈ రాకెట్ ఎత్తు - 43.5మీటర్లు, బరువు 6400 మీటర్లు ఉండగా.. ఈ రాకెట్ ప్రయోగ సమయం 15నిమిషాల 7 సెకన్లు ఉండనుంది. అమెరికాకు చెందిన బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్‌ని నింగిలోకి మోసుకెళ్లనుంది బాహుబలి రాకెట్. శాటిలైట్ బరువు 6100కిలోలు ఉంది. ఈ శాటిలైట్‌ని అమెరికాకి చెందిన స్పేస్ మొబైల్ సంస్థ
రూపొందించింది. గతంలో పంపిన శాటిలైట్ల కంటే పదిరెట్లు అధిక సామర్థ్యంతో బ్లూ బార్డ్ బ్లాక్ - 2 శాటిలైట్ పనిచేయనుంది. ఎల్‌విఎం రాకెట్ సిరీస్‌లో ప్రస్తుతం ఎనిమిదో ప్రయోగం జరగనుంది. ఇప్పటి వరకు జరిగిన ఏడు ప్రయోగాలు విజయవంతమైన విషయం తెలిసిందే. చంద్రయాన్ -3 ప్రయోగానికి ఎల్‌విఎం-3 రాకెట్‌ని ఇస్రో వినియోగించనుంది. ఈ నేపథ్యంలో షార్‌కి ఇస్రో ఛైరన్ డాక్టర్ నారాయణన్, అమెరికా ప్రతినిధులు చేరుకున్నారు. ఎల్‌విఎం-2 ఎం6ప్రయోగం పూర్తి వాణిజ్య ప్రయోగంగా తెలుస్తోంది. భవిష్యత్తులో మరిన్ని వాణిజ్య ప్రయోగాలకి అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో షార్‌లో జవాన్లు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేపట్టారు.

# తెలంగాణ పంచాయితీలు దేశానికి ఆదర్శం

**ఆ ఘనత తొలి సిఎం కెసిఆర్‌దే**

**నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం**

**కార్యక్రమంలో మాజీమంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్య**



సూర్యాపేట: తెలంగాణ గ్రామపంచాయతీలు యావత్ దేశానికే ఆదర్శమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తెలిపారు. ఆ ఘనత ముమ్మాటికీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని అన్నారు. గత ఉమ్మడి పాలనలో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని గ్రామాలు.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని గ్రామాల రూపురేఖలు మార్చుకున్నామని గుర్తుచేశారు. సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం నెమ్మికల్ గ్రామ సర్పంచ్ ప్రమాణస్వీకారం వేడుకకు జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లను సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో పదేండ్లు ఎనలేని అభివృద్ధి సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే అభివృద్ధి చెందిన గ్రామాల్లో మొదటి పది తెలంగాణ గ్రామాలే ఉన్నాయని.. మొదటి 20 గ్రామాల వారీగా చూసిన 19 స్థానాలను తెలంగాణ గ్రామాలే కైవసం చేసుకున్నాయని పేర్కొన్నారు. అంతటి ఘన చరిత్ర కేసీఆర్ పాలనకే సాధ్యమైందని పేర్కొన్నారు. పల్లె ప్రకృతి వనాలతో పచ్చదనం పెంచుకున్నామని.. వాటి సంరక్షణకై ప్రతి గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసుకున్నామని జగదీశ్ రెడ్డి తెలిపారు. మిషన్ భగీరథ ట్యాంకుల ద్వారా మంచినీటి సమస్య తీర్చామని, గ్రామానికో ట్రాక్టర్, వైకుంఠధామాలు, రోడ్లు ఇలా గ్రామానికి కావలసిన సౌకర్యాలు అన్ని పూర్తి చేసుకున్నామని పేర్కొన్నారు. ఇన్ని సౌకర్యాలు ఉన్న గ్రామాలు దేశంలోనే మరెక్కడా లేవని.. అందుకే మన తెలంగాణ గ్రామాలు అభివృద్ధిలో నెంబర్ వన్ గా నిలిచాయని స్పష్టం చేశారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు తప్ప.. గ్రామాలను ఐక్యతతో అభివృద్ధి చేసుకుందామని జగదీశ్ రెడ్డి సూచించారు. ఇదే కేసీఆర్ నేర్పిన అభివృద్ధి మంత్రం.. ఈ మార్గంలోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. అంతా ఐక్యతతో కలిసి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని పిలుపునిచ్చారు






# వెన్నులో వణుకు పుట్టించేలా ఈషా

## 25న వస్తోన్న భారర్ థ్రిల్లర్

త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థిల్లర్ 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. ఆ హారర్ థ్రిల్లర్ డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో విడుదలకు మందు ఆసక్తికరమైన వీడియోను టీమ్ పంచుకుంది. ఆత్మ అంటే అదేనేమో అంటూ హీరోయిన్ చెప్పే డైలాగు భయపెట్టేలా ఉంది. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' వంటి వరుస కల్ట్ హిట్స్ అందించిన సక్సెస్‌ఫుల్ జోడీ బన్నీ వాస్, వంశీ నందిపాటి. కలిసి ఇప్పుడు ప్రేక్షకులకు ఒక క్రేజీ హారర్ అనుభూతిని పంచడానికి సిద్ధమయ్యారు. వీరి సరికొత్త హారర్ థ్రిల్లర్ 'ఈషా' డిసెంబర్ 25న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. ఈ చిత్రం గురించి మేకర్స్ తాజాగా 'వార్నింగ్ వీడియో' పేరిట ఒక ఆసక్తికరమైన వీడియోను విడుదల చేశారు. సాధారణంగా హారర్ సినిమాలకు ట్రైలర్లు రావడం సహజం, కానీ ఇలా ప్రత్యేకంగా హెచ్చరిక వీడియో రావడం హారర్ జానర్‌లోనే ఇదే తొలిసారి. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఆత్మలు, దెయ్యాలు లేవని బలంగా నమ్మే కొందరు స్నేహితుల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సమాజంలోని మూఢనమ్మకాలను, దొంగ బాబాలను ఎండగట్టాలని వారు భావిస్తారు. ఈ క్రమంలో వారికి పృథ్వీరాజ్ (బబ్లూ) నుంచి ఒక సవాలు ఎదురవుతుంది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..?' అంటూ ఆయన విసిరే ఛాలెంజ్‌తో ఈ స్నేహితుల బృందం ఒక చీకటి ప్రపంచంలోకి అడుగుపెడుతుంది. మనుషుల్లాగే కొన్ని స్థలాలు కూడా పుట్టుకతోనే శాపగ్రస్తమై ఉంటాయి.. కాలక్రమేణా అవి ఆత్మలకు నిలయాలుగా మారుతాయని దర్శకుడు శ్రీనివాస్ మన్నె ఇచ్చిన వార్నింగ్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. ట్రైలర్ మరియు ఈ వార్నింగ్ వీడియోలో కనిపించిన విజువల్స్ భయానకంగా ఉన్నాయి. ముఖ్యంగా పాడుబడిన బంగ్లా, క్షుద్ర పూజల సెటప్, బ్లూ అండ్ డార్క్ థీమ్ విజువల్స్ వెన్నులో వణుకు పుట్టిస్తున్నాయి.సంతోష్ లైటింగ్, ధృవన్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాలోని భయాన్ని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో ఉండే సడన్ ట్విస్ట్‌లు చూసి భయపడే అవకాశం ఉన్నందున, గుండె బలహీనంగా ఉన్నవారు ఈ సినిమా చూడకూడదని చిత్ర బృందం స్పష్టం చేసింది. ఇందులో త్రిగుణ్, అఖిల్ రాజ్ హీరోలుగా నటించగా, హెబ్బా పటేల్ హీరోయిన్‌గా నటించింది. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రకంపనలు సృష్టిస్తుందో చూడాలి.

# ఆనాటి ఘటనలు తలచుకుంటేనే భయమేస్తోంది

నటి రాధికా ఆప్టే సంచలన వ్యాఖ్యలు

బాలీవుడ్‌తో పాటు సౌత్ చిత్ర పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే. సినీ రంగంలో తన ఇరవై ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న వివక్ష అలాగే బాడీ షేమింగ్ గురించి ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, ఆ రోజులు గుర్తుకు వస్తే ఇప్పటికీ తన గుండె ఆగిపోయినంత పని అవుతుందని వ్యాఖ్యానించారు. ముఖ్యంగా 2000వ దశకం చివరలో ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్ని దక్షిణాది సినిమాల్లో నటించాల్సి వచ్చిందని, అప్పుడు షూటింగ్ సెట్స్‌పై ఉన్న పరిస్థితులు అత్యంత దారుణంగా ఉండేవని ఆమె పేర్కొన్నారు. ఒక చిన్న ఊరిలో జరిగిన షూటింగ్ సమయంలో సెట్ అంతా మగవారే ఉండేవారని, అక్కడ తన శరీరాకృతి గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసేవారని రాధిక వెల్లడించారు. సెట్‌లో ఉన్నవాళ్లు నా బమ్స్ మరియు బ్రెస్ట్స్ దగ్గర ప్యాడింగ్ పెంచమని అడిగేవారు. 'అమ్మా.. మోర్ ప్యాడింగ్' అని పిలిచేవారు. ఆ మాటలు విన్నప్పుడు తనకు నవ్వాలో ఏడవాలో అర్థమయ్యేది కాదని రాధికా వాపోయింది. అప్పట్లో తనకు రక్షణగా మేనేజర్లు, ఏజెంట్లు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా ఆ మానసిక వేదనను అనుభవించానని, ఆ పరిస్థితులు తనను ఇప్పటికీ మానసిక గాయానికి గురిచేస్తాయని ఆవేదన చెందారు. హిందీ పరిశ్రమలో కూడా కొందరు ప్రభావవంతమైన వ్యక్తుల ప్రవర్తన నచ్చక తానంతట తానే పెద్ద ప్రాజెక్టుల నుంచి తప్పుకున్నానని, ఒకవేళ వారి పేర్లు బయటపెడితే ప్రపంచమంతా షాక్ అవుతుందని ఆమె తెలిపింది.


పరిశ్రమలో ఉన్నత స్థాయిలో ఉన్న మహిళలు కూడా వ్యవస్థను మార్చడానికి ప్రయత్నించకపోవడం విచారకరమని అభిప్రాయపడిన రాధికా ఆప్టే, ప్రస్తుతం తన తాజా చిత్రం 'సాలీ మొహబ్బత్' జీ5లో




# సామాజిక సందేశంతో వస్తోన్న దండోరా

గ్రామీణ నేపథ్యంలో సాగే సందేశాత్మక చిత్రాలకు తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడతారన్న విషయం తెలిసిందే. తాజాగా అదే కోవలో తెలంగాణ సంస్కృతి, సామాజిక అంశాల కలబోతగా వస్తున్న చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో విడుదల చేస్తుండటం సినిమాపై మరింత అంచనాలను పెంచింది. విదేశాల్లో కూడా ఈ సినిమా భారీ ఎత్తున విడుదల కానుంది. సుమారు 200కు పైగా థియేటర్లలో ప్రదర్శితం కాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి, ఈ నెల 23నే అక్కడ ప్రీమియర్స్ పడనున్నాయి. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా వారం కూడా లేకపోవడంతో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్.

గ్రామాల్లో ఇంకా కులం అడ్డుగోడలు తొలగిపోలేదని ఈ ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది. ప్రారంభంలోనే ఊరి బయట శవాన్ని మోసుకెళ్తున్న దృశ్యాలు, 'మన చావు పుట్టుకలన్నీ ఈ ఊరి బయట రాసిండ్రా ఆ దేవుడు..' అనే డైలాగ్ ఈ సినిమాలో ఉన్న సామాజిక కోణాన్ని ఎత్తి చూపుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మానికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందుమాధవి, రాధ్య, అదితి భావరాజు వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. మార్క్ కె. రాబిన్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. తెలంగాణ మట్టి వాసనతో కూడిన కథలను ఇష్టపడే వారికి 'దండోరా' ఒక మంచి అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.




# నెట్‌ఫ్లిక్స్‌లోకి వస్తోన్న ఆంధ్రా కింగ్ తాలూకా

రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా'.. తెలుగు సినీ అభిమాని కథగా నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ సినిమా విడుదలై నెల కూడా తిరక్కుండానే ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ప్లిక్స్‌లో డిసెంబర్ 25 నుంచి తెలుగు, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. విషయాన్ని తెలుపుతూ నెట్‌ప్లిక్స్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. మహేశ్‌బాబు.పి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కన్నడ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సూర్య(ఉపేంద్ర) పేరుమోసిన సూపర్‌స్టార్. అశేషమైన అభిమానుల అతని సొంతం. అయితే.. తనకు బ్యాడ్ పిరియడ్ నడుస్తూ ఉంటుంది. విడుదలైన సినిమాలన్నీ ఎ÷-లాపులవుతుంటాయి. ఈ క్రమంలో సూర్య వందవ చిత్రం షూటింగ్ మధ్యలోనే ఆగిపోతుంది. చిత్రాన్ని నిర్మించలేనని నిర్మాత చేతులెత్తేస్తాడు. ఓ మూడు కోట్లు ఉంటే సినిమా పూర్తవుతుంది. ఆ మూడు కోట్ల కోసం సూర్య ప్రయత్నాలు మొదలుపెడతాడు. ఈ క్రమంలో ఓ నిర్మాతను డబ్బు అడుగుతాడు. అతను తన కొడుకు హీరోగా పరిచయం అవుతున్న సినిమాలో తండ్రి పాత్ర వేస్తే డబ్బు సర్దుతానంటాడు. ఎన్ని ప్రయత్నాలు చేసినా డబ్బు సమకూరకపోవడంతో చివరికి ఆ నిర్మాత పెట్టిన షరతుకి ఓకే చెప్పాలనుకుంటాడు. తన నిర్ణయాన్ని ఆ నిర్మాతకు చెప్పేలోపే సూర్య అకౌంట్‌లో మూడు కోట్లు పడతాయి. ఆ డబ్బు ఎవరు వేశారో సూర్యకు అర్థం కాదు. రాజమండ్రి దగ్గర్లోని ఓ పల్లెటూరి కుర్రాడు ఆ మూడు కోట్లు వేశాడని తెలిసి సూర్య షాక్ అవుతాడు. అతను తన అభిమాని తెలుసుకున్న సూర్య.. అతన్ని కలవాలని బయలు దేరతాడు? మరి సూర్య అభిమానిని కలిశాడా? ఓ పల్లెటూరి కుర్రాడికి ఈ మూడు కోట్లు ఎలా వచ్చాయి? అసలు ఆ కుర్రాడెవరు? అతని కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే అసలు

# బిర్యానీ పాత్రలో సంపూర్ణేశ్ బాబు



నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'ది ప్యారడైజ్' నుంచి ఒక షాకింగ్ అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో 'బర్నింగ్ స్టార్' సంపూర్ణేష్ బాబును ఒక సరికొత్త ఊర మాస్ అవతారంలో శ్రీకాంత్ ఓదెల చూపించబోతున్నాడు. ఎప్పుడూ తనదైన కామెడీతో నవ్వించే సంపూర్ణేష్ బాబును దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పూర్తిగా మార్చేశాడు. 'ది ప్యారడైజ్' చిత్రంలో సంపూ 'బిర్యానీ' అనే మాస్ పాత్రను పోషిస్తున్నారు. శుక్రవారం విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పోస్టర్‌లో సంపూర్ణేష్ బాబు ఒంటి నిండా రక్తపు మరకలతో, భుజాన గొడ్డలి వేసుకుని, బీడీ తాగుతూ చాలా సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఆయన కళ్లలో కనిపిస్తున్న క్రూరత్వం చూస్తుంటే, ఇందులో ఆయన కేవలం కామెడీకి పరిమితం కాకుండా ఒక పవర్‌ఫుల్ పాత్ర చేస్తున్నట్లు అర్థమవుతోంది. ఈ చిత్రంలో హీరో నాని (జడల్) కి అత్యంత సన్నిహితుడైన స్నేహితుడిగా, ప్రాణమిచ్చే నమ్మకస్థుడిగా 'బిర్యానీ' పాత్ర ఉండబోతోంది. ఈ పాత్ర కోసం సంపూర్ణేష్ బాబు చాలా బరువు తగ్గి, తన బాడీ లాంగ్వేజ్‌ను కూడా పూర్తిగా మార్చుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

ర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన సినిమాల్లో పాత్రలను చాలా సహజంగా, గంభీరంగా చూపిస్తారు. 'దసరా'లో కమెడియన్లను కూడా సీరియస్ పాత్రల్లో చూపించినట్లుగానే, ఇప్పుడు సంపూ లోని యాక్షన్ యాంగిల్‌ను బయటకు తీయబోతున్నారు. 'హైదరాబాద్ నేపథ్యంలో సాగే కథలో 'బిర్యానీ' లేకుండా ఉండదు' అంటూ ఈ పాత్రను ఇంట్రడ్యూస్ చేసిన తీరు వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో నానితో పాటు, మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. ఈ సినిమా 2026 మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా 8 భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్) గ్రాండ్‌గా విడుదల కానుంది.

Uttejitha:-Printed,editor,Pablished And owned By M.chandrasek her.46-801u2.Budhawerpeta.kurnool.andrapradesh.pin 518002.printed At Uttejitha -Printers.Kurnool.Ap.cell 9440140418. RNI ApTEEL2008/24570.